
విలేకరులు కావలెను
పెన్ సత్తా తెలుగు దినపత్రిక
ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లా లకి పెన్ సత్తా దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇంచార్జ్ లు, మండల రిపోర్టర్లు కావలెను. వార్తలు పెట్టే వారికే ప్రాధాన్యత.
ఫోన్ నెం : 9885315759

RNI:APTEL/2023/87729
ప్రశ్నించడం అందరి హక్కు...
# పెన్ సత్తా
PEN SATTA Telugu Daily



సంపుటి : 4 | సంచిక :9 | ఎడిటర్ : చింతమనేని అనిల్ కుమార్ | గురువారం 4 జూన్ 2026 | పేజీలు : 08 | వెల : 03
Published from Vishakapatnam Circulated by Vijayawada, Ongole, Chittoor, Kadapa, Tirupati. Nandyal, Hyderabad, Ananthapur, Kurnool



# జీవన విధానంలో యోగాంధ్ర

14 రోజులపాటు రాష్ట్రంలో కార్యక్రమాలు: సీఎం చంద్రబాబు

యోగాంధ్ర 2026 కార్యక్రమం సైతం కోటి మందికి తగ్గకుండా చేయాలని నిర్ణయించిన సీఎం

ఈ ఏడాది యోగా దినోత్సవ థీమ్ యోగా ఫర్ హెల్తీ ఏజ్ అని వెల్లడించిన చంద్రబాబు

అనారోగ్య సమస్యలకు యోగా ఉత్తమ సాధనమన్న సీఎం

"ప్రతీ ఒక్కరూ నిత్య సాధనంగా యోగాను అవలంబించాలి.

**అమరావతి**

ప్రజలు వైఎస్సార్సీపీ గుర్తింపు రద్దు చేసే రోజు దగ్గరలోనే ఉందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. తెలంగాణలో ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కార్యక్రమం అడ్డుకోవడాన్ని ఆయన తప్పుపట్టారు. యోగాంధ్రను జీవన విధానంలో భాగం చేసేందుకు ప్రతీఏటా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నామని ప్రకటించారు. ఈ ఏడాది "యోగాంధ్ర ఫర్ హెల్తీ ఏజింగ్" థీమ్‌తో కోటి మందిని భాగస్వామ్యం చేయడమే లక్ష్యంగా ఈ నెల 7 నుంచి 21 వరకూ 14 రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ప్రధాన కార్యక్రమం అమరావతి వేదికగా కృష్ణానది ఒడ్డున పశ్చిమ బైపాస్‌ను 25 వేల మందితో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యోగాంధ్ర 2026కు ప్రజా చైతన్యం, ప్రజా సహకారం ఎంతో అవసరమని సీఎం చంద్రబాబు తెలిపారు. జీవనశైలిలో పెరుగుతున్న ఒత్తిడి, అనారోగ్య సమస్యలకు యోగా ఉత్తమ సాధనమన్నారు. పాఠశాల నుంచీ స్వర్ణ వార్డు వరకూ ఈ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. అమరావతి అందాలను ఈ కార్యక్రమం ద్వారా ప్రపంచానికి చాటుతామని వివరించారు. రాష్ట్రంలో 10 లక్షల మంది యోగా సాధకుల్ని తయారు చేస్తామని చంద్రబాబు ప్రకటించారు. మొత్తం 21 వ్యాధులకు యోగాసనాల వీడియోలను ప్రభుత్వ సలహాదారు మంతెన సత్యనారాయణ రాజు రూపొందించారన్న ఆయన, సోషల్ మీడియాలో ఈ వీడియోలు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. సందేహాలకు సంబంధించి 8142404888 కాల్ సెంటర్ ద్వారా సమగ్ర సమాచారం అందుబాటులో ఉంటుందన్నారు. సంజీవిని పథకంలో యోగాను అనుసంధానం చేస్తామన్నారు. ధ్వంసం గొడ్డలి పార్టీ విధానమని చంద్రబాబు మండిపడ్డారు. బ్రిడ్జి స్పోర్ట్స్ పై కనీస అవగాహన లేకుండా గొడ్డలి పార్టీ నేతలు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నోరుంది, పేపర్ ఉంది, పేటీఎమ్ బ్యాచ్ ఉంది కదా అని ఇష్టం వచ్చినట్లు చేస్తామంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు. డీఎస్సీపై విషప్రచారంతో యువతలో గందరగోళం సృష్టించే యత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు. ఏ అభివృద్ధి కార్యక్రమంపైనైనా విధ్వంసం మాదిరి చిల్లులు పెడతామంటే కుదరదన్నారు. తెలంగాణలో ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కార్యక్రమం అడ్డుకోవడం సరికాదని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. దీనికి ప్రజల్లో చైతన్యం తీసుకురావటం తప్ప

వివరాలు 2లో..



# విద్యార్థులకు గుడ్‌న్యూస్

- వాళ్లందరికీ రూ.10 లక్షలు
- తొలి కేబినెట్‌లో సీఎం సంచలన నిర్ణయాలు!
- డీకే శివకుమార్ నాయకత్వంలో తొలి మంత్రివర్గ సమావేశం
- కీలక ప్రకటనలు చేసిన కొత్త ముఖ్యమంత్రి డీకే శివకుమార్!

# గ్రహణం పట్టిన రోడ్లకు మహర్దశ



- వైసీపీ హయాంలో రోడ్లు సరిగా లేక ఐదేళ్లూ నరకం చూసిన ప్రజలు
- రోడ్లను బాగు చేసేందుకు రూ. 861 కోట్లు ఖర్చు
- మరో రూ. 2,500 కోట్లు కేటాయింపు
- రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి

**అమరావతి**

వైసీపీ హయాంలో ఐదేళ్లూ గ్రహణం పట్టిన రోడ్లకు కూటమి ప్రభుత్వంలో మహర్దశ కల్పించినట్లు రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనారన్‌రెడ్డి వెల్లడించారు. గత వైసీపీ ప్రభుత్వంలో 5 ఏళ్ల పాటు రాష్ట్రంలో రోడ్లకు గ్రహణం పట్టింది.. దీంతో గుంతల -- గోతుల రహదారులతో ప్రజలు నరకయాతన అనుభవించారు. మెరుగైన రహదారుల నిర్మాణం పారిశ్రామిక ప్రగతితో పాటు, సమగ్రాభివద్ధి, పెట్టుబడుల

వివరాలు 2లో..

# బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లది గిరిజన వ్యతిరేక మనస్తత్వం.



- ఆదివాసీల హక్కులను హరించేందుకు బీజేపీ, ఆర్ఎస్ఎస్ యత్నిస్తున్నాయ్
- బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లకు గిరిజనుల పట్ల వ్యతిరేక మనస్తత్వం ఉంది
- గిరిజనుల ప్రాణాధారమైన జల్, జంగల్, జమీన్ హక్కులను హరిచేందుకు ఆ రెండు సంస్థలు ప్రయత్నిస్తున్నాయి
- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపణలు



# 'సెక్షన్ 301' విషయంలో యూఎస్‌తో చర్చలు జరుపుతున్నాం

- అమెరికా టారిఫ్‌ల ప్రతిపాదనల వేళ భారత్
- వెట్టిచాకిరి నిర్మూలనలో విఫలమైన 60 దేశాలపై అదనపు సుంకాలు విధించాలని యూఎస్ ట్రేడ్ రిప్రజెంటేటివ్ ప్రతిపాదన
- దీనిపై స్పందించిన భారత్
- సెక్షన్ 301 ప్రొసీడింగ్స్ విషయంలో యూఎస్‌తో చర్చలు జరుపుతున్నామని వెల్లడి

విశాఖలో ఎలక్ట్రానిక్ కాంపొనెంట్

# అసెంబ్లింగ్ యూనిట్ ఏర్పాటు చేయండి

నెల్లూరులో సెమీకండక్టర్ తయారీ యూనిట్‌కు అవకాశం

ఎలిమెంట్ గ్రూప్ బృందంతో భేటీలో మంత్రి లోకేశ్




అమరావతి: విశాఖపట్నంలో ఎలక్ట్రానిక్ కాంపోనెంట్ అసెంబ్లింగ్ యూనిట్ ఏర్పాటు చేయాలని మంత్రి లోకేశ్ ఎలిమెంట్ గ్రూప్ ప్రతినిధులను కోరారు. భారత్‌లో విస్తరిస్తున్న డిజిటల్ రవాణా, బ్యాంకింగ్ కార్డ్ వ్యవస్థలకు అవసరమైన సురక్షితమైన ఆర్ఎఫ్ఐడీ ట్యాగ్‌లు, స్మార్ట్ కార్డ్ మైక్రోచిప్‌ల తయారీకి అవకాశం ఉందని పేర్కొన్నారు. రష్యా పర్యటనలో భాగంగా ఎలిమెంట్ గ్రూప్ ప్రెసిడెంట్

వివరాలు 6లో..

# విమానయాన రంగానికి ప్యాకేజీ

- రహదారులకు భారీగా నిధులు
- కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయాలు
- రవాణా రంగం బలోపేతానికి కేంద్ర కేబినెట్ గ్రీన్ సిగ్నల్
- 24,249 కోట్ల పెట్టుబడితో 4 ప్రధాన రహదారి ప్రాజెక్టులకు ఆమోదం
- వివరాలు వెల్లడించిన కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్





# విమానయాన రంగానికి ప్యాకేజీ

రవాణా రంగం బలోపేతానికి కేంద్ర కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. 24,249 కోట్ల పెట్టుబడితో 4 ప్రధాన రహదారి ప్రాజెక్టులకు ఆమోదం లభించింది. ఇందులో తెలంగాణకు చెందిన చీఎ-63, చీఎ-563 జాతీయ రహదారుల విస్తరణకు ఆమోదం దక్కింది. ఈ వివరాలను కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. దేశవ్యాప్తంగా కనెక్టివిటీని మెరుగుపరచడం, ప్రయాణ సమయాన్ని తగ్గించడం, సరకు రవాణా సామర్థ్యాన్ని పెంచే లక్ష్యంతో ఈ నాలుగు ప్రధాన రహదారి ప్రాజెక్టుల నిర్మాణాన్ని చేపట్టనున్నట్టు తెలిపారు. వీటి ద్వారా మౌలిక సదుపాయాలు మెరుగవ్వడమే కాకుండా ఉపాధి అవకాశాలు భారీగా పెరుగుతాయని చెప్పారు. అలాగే, దిల్లీలో పాత ట్రక్కులు, బస్సులు తొలగించాలని కేంద్ర కేబినెట్ నిర్ణయించినట్లు అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. పాత బస్సుల స్థానంలో బీఎస్ 6, ఈవీ వాహనాలు తేవాలని నిర్ణయించినట్టు చెప్పారు. కొత్త వాహనాల కోసం 5,041 కోట్ల విడుదలకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపినట్టు వివరించారు. బుధవారం ప్రధాని మోదీ అధ్యక్షతన కేంద్ర క్యాబినెట్ మీటింగ్ జరిగింది. ఈ సమావేశంలో తీసుకున్న కీలక నిర్ణయాలను అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు.



"దిల్లీ, ఎన్‌సీఆర్?లో నడుస్తున్న పాత ట్రక్కులు, బస్సుల స్థానంలో కొత్త వాటిని తీసుకురావడానికి ఉద్దేశించిన రూ. 5,041 కోట్ల పథకాన్ని కేబినెట్ ఆమోదించింది. దిల్లీ కాలుష్యాన్ని అదుపులోకి తీసుకురావడానికి ఇటీవల అనేక చర్యలు తీసుకున్నారు. పారిశుధ్య కార్యక్రమాలు, మొక్కల పెంపకం, ఎలక్ట్రిక్ వాహనాల వాడకం, ఛార్జింగ్ మౌలిక సదుపాయాల కల్పన, ఇంకా ఇలాంటి అనేక ఇతర చర్యలపై ప్రధానంగా దృష్టి సారించారు. అందువల్ల, పాత వాహనాల స్థానంలో ఆధునిక, తక్కువ ఉద్గారాలు వెలువరించే బీఎస్6, సీఎన్‌జీ, ఎలక్ట్రిక్ వాహనాలను ప్రవేశపెట్టడానికి ఒక పథకాన్ని రూపొందించారు. ప్రత్యేకంగా, ఇది పాత ట్రక్కులు, బస్సుల స్థానంలో కొత్త వాటిని తీసుకురావడంపై దృష్టి పెడుతుంది. ఇది చాలా మంచి పథకం, ఎందుకంటే ఇది ప్రజలు తమ పాత ట్రక్కులు, బస్సులను మార్చుకోవడానికి ప్రోత్సాహాన్ని అందిస్తుంది."

**'పాత వాహనాలను తప్పనిసరిగా స్క్రాప్? చేయాలి'**

అయితే, ఈ పథకం అమలు పూర్తిగా డిజిటల్ విధానంలో జరుగుతుందని వెల్లడించారు. కేంద్ర కేబినెట్ కార్యదర్శి అధ్యక్షతన ఉన్న ఉన్నతస్థాయి కమిటీ ఈ పథకాన్ని పర్యవేక్షిస్తుందని చెప్పారు. మరోవైపు, దీూ-××× లేదా అంతకంటే పాత వాహనాలను తప్పనిసరిగా స్క్రాప్ చేయాలని అశ్వినీ వైష్ణవ్? సూచించారు. "దీూ-×ఎ వాహనాలను స్క్రాప్ చేయవచ్చు లేదా చీజ= వెలుపల అమ్ముకోవచ్చు. కొత్తగా కొనుగోలు చేసే వాహనం దీూ-ఎ× లేదా ఎలక్ట్రిక్ వాహనం కావాలి. దిల్లీలో ఈ పథకం కింద కొనుగోలు చేసే లైట్ గూడ్స్ వాహనాలు తప్పనిసరిగా ఎలక్ట్రిక్ కావాలి. బస్సులు దీూ-ఎ× సీఎన్‌జీ లేదా ఎలక్ట్రిక్ మాత్రమే ఉండాలి. కేంద్ర ప్రభుత్వం ఈ పథకం కింద రుణాలపై 5 సంవత్సరాల పాటు 5శాతం వడ్డీ సబ్సిడీ, నెలకు గరిష్ఠంగా రూ. 4,800 వరకు ఇంధన వోచర్లు, జుఎ కొనుగోలుపై అదనపు ప్రయోజనాలు అందిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వాలు రిజిస్ట్రేషన్ ఫీజు మినహాయింపు, మోటార్ వాహన పన్నులో 100శాతం వరకు రాయితీ, పాత వాహనాల బకాయిల మాఫీ వంటి సదుపాయాలు కల్పిస్తాయి" అని అశ్వినీ వైష్ణవ్? పేర్కొన్నారు. మరోవైపు, పశ్చిమాసియా సంక్షోభం, పాక్ గగనతల మూసివేత వంటి సవాళ్ల నేపథ్యంలో దేశీయ విమానయాన రంగాన్ని ఆదుకునేందుకు కేంద్ర కేబినెట్ సరికొత్త వ్యూహాత్మక ప్యాకేజీకి ఆమోదం తెలిపింది. ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయెల్-ాుఖీ ధరల భారం నుంచి విమానయాన సంస్థలను కాపాడటానికి చమురు సంస్థలకు 10 వేల కోట్లను వడ్డీ లేని ఆర్థిక సాయంగా ప్రకటించింది.

# విద్యార్థులకు గుడ్‌న్యూస్

కర్ణాటక రాష్ట్ర ముఖ్యమంత్రిగా బుధవారం బాధ్యతలు తీసుకున్న వెంటనే డీకే శివకుమార్ తొలి కేబినెట్ సమావేశం నిర్వహించారు. డీకే అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. విద్యార్థులకు, నిరుద్యోగులకు ఆయన శుభవార్త చెప్పారు. విద్యార్థులందరికీ ఫ్రీ బస్‌పాస్‌లు ఇస్తామని ప్రకటించారు. ఈ పాస్?లతో ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగానే ప్రయాణించవచ్చని తెలిపారు. అలాగే రాష్ట్రంలో రైతుల వలసలు అరికట్టేందుకు తగిన నిర్ణయాలు తీసుకుంటామని తెలిపారు. వీటితోపాటు డీకే తొలి కేబినెట్ మీటింగ్?లో ఇతర సంక్షేమ కార్యక్రమాలపైనా నిర్ణయం తీసుకున్నారు. ఆ నిర్ణయాలను ముఖ్యమంత్రి శివకుమార్ వెల్లడించారు. మరి అవేంటంటే? ప్రస్తుతం కర్ణాటకలో ఆర్టీసీ బస్సుల్లో అమ్మాయిలకు, మహిళలకు మాత్రమే ఉచిత ప్రయాణం అమల్లో ఉంది. అయితే ఉచిత ప్రయాణం కోసం యువత నుంచి డిమాండ్ వస్తుందని అందుకే రాష్ట్రంలో విద్యార్థులందరికీ ఉచిత బస్సు పాస్‌లు మంజూరు చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఇక ప్రభుత్వ ఉద్యోగాలలో నియామకాల కోసం, త్వరలోనే క్యాలెండర్‌ను ప్రకటిస్తామని ఆయన తెలిపారు. ఇందులో ఎన్‌రోల్ చేసుకునేందుకు ప్రైవేట్ ఉపాధి కేంద్రాలను ఏర్పాటు చేస్తామని అన్నారు. దీనికి సంబంధించిన విధివిధానాలను నెల రోజుల్లోగా ఖరారు చేసి, ప్రభుత్వమే వీటిని ఏర్పాటు చేస్తుందని చెప్పారు. అలాగే ప్రభుత్వం ఇప్పటికే 56వేల ఉద్యోగాలను ప్రకటించిందని సీఎం అన్నారు. తదుపరి కేబినెట్ సమావేశం నాటికి, అన్ని శాఖలతో సమన్వయం చేసుకొని నోటిఫికేషన్‌లు ఎప్పుడు జారీ చేస్తారు? నియామక ప్రక్రియ ఎలా ఉంటుంది? అనే వివరాలతో ఒక క్యాలెండర్‌ను విడుదల చేస్తామని పేర్కొన్నారు. యువతకు నాణ్యమైన విద్య, ఉద్యోగాల కల్పన కోసమే కేబినెట్?లో గంటకుపైగా చర్చించామని డీకే అన్నారు.



**10వేల భారత్ జోడో యువ సంఘాల ఏర్పాటు!**

యవతలో నాయకత్వ లక్షణాలను పెంపొందించడానికి రాష్ట్ర వ్యాప్తంగా 10వేల భారత్ జోడో యువ సంఘాలను ఏర్పాటు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు. ఒక్కో యువ సంఘానికి రూ.10 లక్షలు అందజేస్తామని అన్నారు. ఒక్కో యువజన సంఘంలో రాష్ట్రంలో ప్రతి గ్రామ పంచాయతీ, పట్టణ వార్డుల్లో 150 నుంచి 200 మంది సభ్యులు ఉంటారని సీఎం తెలిపారు. ఆ సంఘాల కార్యకలాపాలు క్రీడలు, సంస్కృతి, విద్య, నాయకత్వ అభివృద్ధిపై కేంద్రీకృతమ్యేలా ఉంటాయని అన్నారు.

**బెంగళూరుకు రూ.2వేల కోట్లు!**

ఇక అనధికార భవనాల యజమాన్యాలకు కూడా ప్రభుత్వం ఉపశమనం కల్పిస్తుందని శివకుమార్ చెప్పారు. అందులో భాగంగానే బెంగళూరులో ప్రస్తుతం 1200 చదరపు అడుగుల స్థలాల్లో నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన భవనాలకు ఆక్యుపెన్సీ సర్టిఫికేట్ అవసరం లేదు. అందులోంచి వీటికి మినహాయింపు ఉంది. ఇకపై దీనిని 2500 చదరపు అడుగుల నిర్మాణాలకూ వర్తింపజేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఇక గ్రేటర్ బెంగళూరు అథారిటీ, బెంగళూరు డెవలప్‌మెంట్ అథారిటీ పరిధిలోని ప్రాంతాలతో సహా, బెంగళూరులో రహదారి మౌలిక సదుపాయాల పనుల కోసం రూ. 2,000 కోట్ల నిధుల కేటాయింపును మంత్రివర్గం ఆమోదించింది. చివరగా, ప్రజాస్వామ్య నాలుగు స్తంభాలు సమన్వయంతో పనిచేయాలని నొక్కి చెప్పారు. తాను ప్రభుత్వ విమర్శలకు వ్యతిరేకం కాదని, అయితే మీడియా 'కల్పిత కథనాలు' ప్రసారం చేయకూడదని అన్నారు. ప్రభుత్వానికి సహకరించాలని శివకుమార్ మీడియాకు విజ్ఞప్తి చేశారు.

# 'సెక్షన్ 301' విషయంలో యూఎస్‌తో చర్చలు జరుపుతున్నాం

వెట్టిచాకిరి చేసే కార్మికులు తయారుచేసిన దిగుమతులను నిషేధించడంలో విఫలమైన భారత్ సహా 60 దేశాలపై అదనపు సుంకాలు విధించాలని యూఎస్ ట్రేడ్ రిప్రజెంటేటివ్ అమెరికా ప్రభుత్వాన్ని ప్రతిపాదించడంపై ఇండియా స్పందించింది. వెట్టిచాకిరి చేసే కార్మికులు, అదనపు పారిశ్రామిక సామర్థ్యానికి సంబంధించిన ఆందోళనలపై సెక్షన్ 301 ప్రొసీడింగ్స్ విషయంలో భారత్ అమెరికాతో సంప్రదింపులు జరుపుతోందని పేర్కొంది. అదే సమయంలో వాషింగ్టన్‌తో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాన్ని ఖరారు చేసే దిశగా కృషి చేస్తోందని పేర్కొంది. ఈ మేరకు కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ ప్రకటన చేసింది. భారత్‌తో సహా 60 దేశాలపై తీసుకున్న చర్యలకు సంబంధించి యూఎస్ ట్రేడ్ రిప్రజెంటేటివ్ దర్యాప్తును పూర్తి చేసిందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ దర్యాప్తుల అనంతరం 1974 నాటి యూఎస్ వాణిజ్య చట్టంలోని సెక్షన్ 301 ప్రకారం ఈ 60 దేశాల దిగుమతులపై అదనపు సుంకాలను విధించాలని అమెరికా ప్రభుత్వాన్ని ప్రతిపాదించిందని పేర్కొంది. అయితే ఇప్పటికే సెక్షన్ 232 సుంకాల పరిధిలోకి వచ్చే ఉత్పత్తులతో పాటు, మరికొన్ని ఇతర వర్గాలను ఈ ప్రతిపాదిత చర్యల నుంచి మినహాయించిందని స్పష్టం చేసింది. "సెక్షన్ 301 ప్రొసీడింగ్స్‌పై దర్యాప్తు విషయంలో అమెరికాతో భారత్ సంప్రదింపులు కొనసాగిస్తోంది. ఈ ఏడాది ఫిబ్రవరి 2న ప్రకటించినట్లుగా, ఫిబ్రవరి 7 విడుదల చేసిన ఉమ్మడి ప్రకటనకు అనుగుణంగా ఒక ఫ్రేమ్‌వర్క్ ఒప్పందాన్ని ఖరారు చేయడానికి కూడా భారత్ సమాంతరంగా అమెరికాతో సంప్రదింపులు జరుపుతోంది. సెక్షన్ 301 కింద యూఎస్ ట్రేడ్ రిప్రజెంటేటివ్ ప్రతిపాదిత టారిఫ్‌లు ఇంకా ఖరారు కాలేదు. ఆయా దేశాలు 2026 జూన్ 22 వరకు తమ ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొనడానికి అభ్యర్థనలను యూఎస్ ట్రేడ్ రిప్రజెంటేటివ్‌కు సమర్పించవచ్చు. లిఖితపూర్వక అభ్యర్థనలను 2026 జులై 6 వరకు సమర్పించవచ్చు. "



**మూడు నెలల క్రితమే దర్యాప్తు ప్రారంభం**

వెట్టిచాకిరి చేసే కార్మికులు తయారుచేసిన వస్తువులను దిగుమతి చేయడం, అదనపు పారిశ్రామిక సామర్థ్యానికి సంబంధించిన ఆందోళనలపై ఇండియా సహా 60 దేశాలపై 2026 మార్చి 11, 12 తేదీలలో రెండు వేర్వేరు సెక్షన్ 301 విచారణలను యూఎస్ ట్రేడ్ రిప్రజెంటేటివ్ ప్రారంభించింది. ఈ క్రమంలో జూన్ 2న కీలక నిర్ణయం తీసుకుంది. వెట్టిచాకిరీ కార్మికులు విషయంలో తన దర్యాప్తు వివరాలను విడుదల చేసింది. 60 దేశాలపై అదనపు సుంకాలను విధించాలని అమెరికా ప్రభుత్వానికి ప్రతిపాదిస్తూ నిర్ణయం తీసుకొంది. 54 దేశాలపై 12.5శాతం, ఆరు దేశాలపై 10 శాతం సుంకాలను విధించాలని ట్రంప్ సర్కార్‌ను కోరింది.

ఈ మేరకు యూఎస్ ట్రేడ్ రిప్రజెంటేటివ్ అంబాసిడర్ జెమీసన్ గ్రీర్ ఓ ప్రకటన చేశారు.

ఈ ప్రతిపాదనలో కెనడా, ఈక్వెడార్, యూరోపియన్ యూనియన్ (ఈయూ), ఇండోనేసియా, మెక్సికో, పాకిస్థాన్‌ల దిగుమతులపై 10 శాతం అదనపు సుంకం, అలాగే భారత్, చైనాలతో సహా మరో 54 దేశాల దిగుమతులపై 12.5 శాతం సుంకం విధించడం ఉంది. కాగా, వాణిజ్య రంగంలో పాక్, ఇండోనేసియాలు భారత్‌కు ప్రధాన పోటీదారులుగా ఉన్నాయి. కాగా, 60 దేశాలపై అదనపు సుంకాల చర్య ఇంకా ప్రతిపాదన దశలోనే ఉంది. ఇంకా అమలవ్వలేదు.

**'వెట్టిచాకిరి కారణంగా అమెరికా కార్మికులకు ఇబ్బందులు'**

కాగా, వెట్టిచాకిరి చేసే కార్మికులు తయారుచేసిన దిగుమతుల నిషేధంపై యూఎస్ ట్రేడ్ రిప్రజెంటేటివ్ అంబాసిడర్ జెమీసన్ గ్రీర్ కీలక వ్యాఖ్యలు చేశారు. తమ వాణిజ్య భాగస్వామ్య దేశాలు కూడా వెట్టిచాకిరి చేసే కార్మికులు తయారుచేసిన దిగుమతుల నిషేధంలో అరికట్టలేకపోయా యని అన్నారు. ఈ విషయం ఎంత మాత్రం ఆమోదయోగ్యం కాదన్నారు. వెట్టిచాకిరీ కారణంగా అంతర్జాతీయ లేబర్ మార్కెట్లో అమెరికా కార్మికులకు తీవ్ర పోటీ ఎదురవుతోందని చెప్పారు. అసమానతలను తాము ఇక సహించలేమని అసహనం వ్యక్తం చేశారు.

## బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లది గిరిజన వ్యతిరేక మనస్తత్వం.

బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లకు గిరిజనుల పట్ల వ్యతిరేక మనస్తత్వాన్ని కలిగి ఉన్నాయని కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ ధ్వజమెత్తారు. గిరిజనుల ప్రాణాధారమైన జల్, జంగల్, జమీన్ (నీరు, అడవులు, భూమి) హక్కులను హరిచేందుకు ఆ రెండు సంస్థలు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. గిరిజనుల పురోగతిని అడ్డుకుంటూ, వారి ప్రాథమిక హక్కులను హరించడమే బీజేపీ-ఆర్ఎస్ఎస్‌ల ముఖ్య ఉద్దేశమని రాహుల్ పేర్కొన్నారు. 'ఆదివాసీ కాంగ్రెస్' ఆధ్వర్యంలో బుధవారం ఇందిరా భవన్‌లో నిర్వహించిన ఒక కార్యక్రమంలో రాహుల్ పాల్గొన్నారు. అనంతరం, సోషల్ మీడియా పోస్ట్ ద్వారా ఈ వ్యాఖ్యలు చేశారు.

"ఆదివాసీలే భారతదేశానికి అసలైన సంరక్షకులు. భారత చారిత్రక స్పృహ, విజ్ఞత ఎవరిలో అయితే మూర్తీభవించి ఉన్నాయో, ఆ వ్యక్తులే వీరు. ఇదే సత్యం. బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లది గిరిజన వ్యతిరేక మనస్తత్వం. మిమ్మల్ని వనవాసులుగా ముద్రవేసి, మీకు ఉన్న జల్, జంగల్, జమీన్ హక్కులను దూరం చేయడానికి ప్రయత్నిస్తున్నాయి." ఆదివాసీల హక్కులు, రక్షణ కోసం పోరాడుతుందని కాంగ్రెస్ పార్టీ రాహుల్ స్పష్టం చేశారు. ఆదివాసీల అస్తిత్వాన్ని, వారి జల్, జంగిల్, జమీన్ హక్కులను కాపాడే వరకు తమ పోరాటం ఆగదని ఆయన పేర్కొన్నారు.

**ఎం. కరుణానిధి సేవలను గుర్తుచేసుకున్న రాహుల్**

మరోవైపు, బుధవారం తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి ఎం. కరుణానిధి జయంతి సందర్భంగా రాహుల్‌గాంధీ నివాళులర్పించారు. ఈ సందర్భంగా కరుణానిధిని ఒక రచయిత, కవి, మేధావిగా రాహుల్ అభివర్ణించారు. సామాజిక న్యాయం, అణగారిన వర్గాల హక్కుల పట్ల ఆయన జీవితకాల నిబద్ధతను గుర్తుచేసుకున్నారు. "ఎం.కరుణానిధి కేవలం ముఖ్యమంత్రి మాత్రమే కాదు. ఒక రచయిత, కవి, మేధావి. ప్రతి భారతీయుడిని సమానంగా చూసే రాజ్యాంగాన్ని ఆయన విశ్వసించారు. కళైజ్ఞర్ జయంతి సందర్భంగా ఆయనకు నా వినయపూర్వక నివాళులు అర్పిస్తున్నా. తమిళనాడు ప్రజల ఆరాధ్య నాయకుడైన ఆయన సామాజిక న్యాయం, సమానత్వం, హేతుబద్ధమైన ఆలోచన, ప్రజాస్వామ్య విలువల పట్ల జీవితాంతం నిబద్ధతతో లెక్కలేనన్ని జీవితాలను మార్చారు. కరుణానిధి కళ, సాహిత్యం సహా ప్రజా జీవితానికి చేసిన అపారమైన సేవను ప్రగాఢమైన గౌరవంతో ఎప్పటికీ గుర్తుంచుకుంటాం" " అని రాహుల్? గాంధీ ఎక్స్? పోస్టులో పేర్కొన్నారు.

**'కరుణానిధి జీవితాలను మార్చారు'**

అలాగే, ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే కూడా కరుణానిధికి నివాళులర్పించారు. సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషిని గుర్తుచేసుకున్నారు. ఆయన చేసిన సేవలను ఎప్పటికీ గుర్తుంచుకుంటామని ఎక్స్? పోస్టులో పేర్కొన్నారు.

**తండ్రి సేవలను స్మరించుకున్న స్టాలిన్?**

తన తండ్రి జయంతి సందర్భంగా డీఎంకే అధ్యక్షుడు ఎం.కె. స్టాలిన్ బుధవారం చెన్నైలోని ఓమండరార్ ప్రభుత్వ ఎస్టేట్‌లో ఉన్న కళైజ్ఞర్ కరుణానిధి విగ్రహం వద్ద పుష్పాంజలి ఘటించారు. పార్టీ నాయకులతో కలిసి వచ్చిన స్టాలిన్, పుష్పాలు సమర్పించి, తమిళనాడు రాజకీయ, సామాజిక అభివృద్ధికి కరుణానిధి చేసిన సేవలను స్మరించుకున్నారు. స్మారక కార్యక్రమాల్లో భాగంగా ఆయన చెన్నైలోని డీఎంకే ప్రధాన కార్యాలయంలో పార్టీ కార్యకర్తలకు స్వీట్లు పంపిణీ చేసి, అనంతరం పార్టీ యువజన విభాగం కార్యాలయాన్ని సందర్శించారు. ముత్తువేల్ కరుణానిధి (1924 జూన్ 3- 2018 ఆగష్టు 7) తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి, ద్రవిడ మున్నేట్ర కళగం (డీఎంకే) పార్టీకి అధ్యక్షుడిగా దశాబ్దాల పాటు పనిచేశారు. ఆయనను ప్రజలు, అభిమానులు ఆప్యాయంగా "కళైజ్ఞర్" (అంటే కళాకారుడు) అని పిలుచుకుంటారు. అంతేకాదు, తన సుదీర్ఘమైన 60 ఏళ్ల రాజకీయ జీవితంలో, తాను పోటీ చేసిన ఏ ఒక్క ఎన్నికలోనూ ఓడిపోలేదు.

## సీబీఎస్ఈ వివాదం..

## రంగంలోకి కేంద్రం

**న్యూఢల్లీ :** సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకెండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్ఈ) కొత్తగా ప్రవేశపెట్టిన ఆన్-స్క్రీన్ మార్కింగ్ రీవేల్యూషన్ ప్రక్రియలో లోపాలపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టింది. బోర్డు ఛైర్మన్ రాహుల్ సింగ్, కార్యదర్శి హిమాంశు గుప్తాలనుబదిలీ చేసింది. వారి స్థానంలో కొత్త ఛైర్మన్‌గా లోఖండే ప్రశాంత్ సీతారామ్, కార్యదర్శిగా వరుణ్ భరద్వాజ్‌ను నియమించింది. అంతేకాదు,ఈ వివాదంపై విచారణకు కమిటీని నియమించింది. ఛైర్మన్ హోదాలో సీబీఎస్ఈ బోర్డు మొత్తం పనితీరు, పరిపాలన బాధ్యతలను రాహుల్ సింగ్ నిర్వర్తిస్తుండగా.. బోర్డుకు సంబంధించిన చట్టపరమైన అంశాలు, ఆడిట్, ప్రజా సంబంధాలు వంటి విభాగాలను హిమాంశు చూసుకుంటున్నారు.ఆన్-స్క్రీన్ మార్కింగ్ విధానం అమలు, విద్యార్థులు నుంచి వచ్చిన సమస్యలపై విచారణ జరిపేందుకు ఒక కమిటీని కూడా ఏర్పాటు చేశారు. సామర్థ్య నిర్మాణ కమిషన్ ఛైర్‌పర్సన్ ఎస్. రాధా చౌహాన్ ఈ ఏకసభ్య కమిటీకి అధ్యక్షత వహిస్తారు. ఈ కమిటీ తన నివేదికను నెలలోగా సిబ్బంది వ్యవహారాలు- శిక్షణ విభాగానికి సమర్పిస్తుంది. మరోవైపు, ఓఎస్ఎం అమలు, విద్యార్థులు నివేదించిన సమస్యలపై కమిటీ సభ్యులకు వివరించడానికి స్కూల్ ఎడ్యుకేషన్ సెక్రెటరీ సంజయ్ కుమార్‌తో పాటు రాహుల్ సింగ్‌కు పార్లమెంటరీ ప్యానెల్ సమన్లు జారీ చేసింది.జవాబు పత్రాలు తారుమారు కావడం, మూల్యాంకనంలో తప్పులు, తప్పుడు దిశానిర్దేశం, తప్పుడు గ్రేడ్‌ల కేటాయింపు వంటి అనేక సమస్యలు ఉన్నాయి. స్కాన్ చేసిన కాపీల తమవి కావని కనుగొన్నారు. మూల్యాంకన ప్రక్రియలో సుమారు 20 జవాబు పత్రాల పొంతన లేనివిగా గుర్తించినట్లు సీబీఎస్ఈ అధికారులు అంగీకరించారు. వేదాంత్ అనే విద్యార్థి తన సమాధాన పత్రం కాదని, వేరే ఎవరో రాసిన పేపర్లు తనదాంటో కలిపేశారని ఆరోపిస్తూ సోషల్ మీడియాలో పెట్టిన పోస్ట్ వైరల్ అయ్యింది. దీంతో దేశవ్యాప్తంగా చాలా మంది విద్యార్థులు తమకూ ఇలాంటి అనుభవాలే ఎదురయ్యాయని వాపోయారు. ఈ వివాదంపై ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కూడా స్పందిస్తూ.. కేంద్రంలోని మోదీ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు.

## పెట్రోల్, గ్యాస్ కష్టాలు తీరినట్టే...

## అమల్లోకి వచ్చిన సీఈపీఏ



**న్యూఢిల్లీ :** అమెరికా?ఇరాన్ యుద్ధం, పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు, హార్ముజ్ జలసంధి మూసివేత కారణంగా భారత్ ఇంధన రంగం తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటోంది. పెట్రోల్, డీజిల్, ఎల్‌పీజీ ధరలు భారీగా పెరిగి, సరఫరా కొరతతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమయంలో కేంద్ర ప్రభుత్వానికి ఊరట లభించింది.హార్ముజ్ జలసంధి ద్వారా ప్రపంచంలోని అత్యధిక చమురు, గ్యాస్ రవాణా జరుగుతుంది. ప్రస్తుత యుద్ధ పరిస్థితుల వల్ల నౌకల రవాణాలో అంతరాయం ఏర్పడటంతో భారత్‌కు ఇంధన సరఫరా దెబ్బతిన్నది. దీని ప్రభావంతో పెట్రోల్, ఎల్‌పీజీ ధరలు పెరిగాయి. సరఫరా కొరత ఏర్పడింది. పానిక్ బయింగ్ పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో భారత్‌కు ప్రత్యామ్నాయ మార్గం అవసరమైంది.భారత్?ఒమన్ మధ్య కుదిరిన కాంప్రెహెన్సివ్ ఎకనామిక్ పార్టనర్‌షిప్ అగ్రిమెంట్ (సీఈపీఏ) 2025, జూన్ నుంచి అమలులోకి వచ్చింది. ఈ ఒప్పందం ద్వారా ఒమన్‌లోని ప్రధాన పోర్టులు (సలాలా, దుక్మ్ వంటివి) ద్వారా భారత్‌కు చమురు, ఎల్ఎన్‌జీ, ఇతర ఇంధన ఉత్పత్తులు ఎలాంటి అంతరాయం లేకుండా సరఫరా అవుతాయి. ఒమన్ తీర ప్రాంతం హార్ముజ్ జలసంధికి వెలుపల ఉండటం ఈ ఒప్పందాన్ని వ్యూహాత్మకంగా చాలా ముఖ్యమైనదిగా మార్చింది. ఇది భారత్‌కు సురక్షితమైన, నమ్మదగిన ఇంధన సరఫరా మార్గాన్ని అందిస్తోందిఒమన్‌తో ఒప్పందం కారణంగా హార్ముజ్‌పై అత్యధిక ఆధారపడటం తగ్గుతుంది. పెట్రోల్, ఎల్‌పీజీ, డీజిల్ సరఫరా స్థిరంగా ఉంటుంది. ధరల పెరుగుదల నియంత్రణలో ఉంటుంది. ప్రజల ఆందోళన తగ్గి, సాధారణ సరఫరా పరిస్థితి ఏర్పడుతుంది.ఈ ఒప్పందం కేవలం తాత్కాలిక పరిష్కారం కాదు. దీర్ఘకాలికంగా భారత్ ఇంధన దిగుమతులను వైవిధ్యపరచడంలో, సప్లై చైన్‌ను బలోపేతం చేయడంలో మైలురాయిగా నిలుస్తుంది.ప్రస్తుత భూరాజకీయ పరిస్థితులు ఏ సమయంలోనైనా హార్ముజ్ జలసంధిని ప్రభావితం చేసే అవకాశం ఉంది. అలాంటి సమయంలో ఒమన్ లాంటి స్నేహపూర్వక దేశంతో బలమైన వాణిజ్య ? ఇంధన భాగస్వామ్యం ఏర్పాటు చేసుకోవడం భారత్ దూరదృష్టి, వ్యూహాత్మక విజ్ఞతను చూపిస్తోంది. ఇది భారత్ ఇంధన భద్రతలో కొత్త అధ్యాయం.

# హద్దులు దాటి మాట్లాడితే సమాధానం గట్టిగానే ఉంటుంది యార్లగడ్డ.

- ఎంపీ కావాలనే ఆశతో పేర్ని నాని అవాకులు చవాకులు పేలుతున్నారు.
- నేనెప్పుడు అక్రమ కేసులు పెట్టలేదు యార్లగడ్డ.
- పేర్ని నాని మాటతీరు సభ్య సమాజం తలదించుకునేలా ఉంది.
- తన తండ్రి రాజకీయ వారసత్వాన్ని పేర్ని నాని అగౌరవపరుస్తున్నారు.
- దివాళా తీసింది నేను కాదు.. బియ్యం కుంభకోణం చేసింది నువ్వు.
- మంత్రిగా ఉన్నా బందరును అభివృద్ధి చేయలేకపోయావు.
- కాంగ్రెస్ టికెట్ రాక బీఎస్పీ టికెట్ కోసం ఢిల్లీలో తిరిగింది నిజం కాదా?.
- అభ్యర్థులను మారుస్తారని చంద్రబాబు, లోకేష్ నీకు చెప్పారా?.



**గన్నవరం, పెన్ సత్తా, జూన్ :**కృష్ణా జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు పేర్ని నాని మర్యాదగా మాట్లాడితే మర్యాద దక్కుతుందని, అమర్యాదగా ప్రవర్తిస్తే ఊరుకునే ప్రసక్తే లేదని ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు హెచ్చరించారు. బుధవారం విజయవాడలో ఆయన మాట్లాడుతూ పేర్ని నాని తన స్థాయిని మరిచి జుగుప్సాకర మైన భాషలో మాట్లాడుతున్నారని ఆయన తీవ్రంగా విమర్శించారు. రాజకీయాల నుంచి తప్పుకుంటున్నానని చెప్పిన నాని, మళ్లీ ఎంపీ కావాలనే ఆశతో అవాకులు చవాకులు పేలుతున్నారని మండి పడ్డారు. గతంలో గన్నవరంలో తాను అక్రమ కేసులు పెడుతున్నానంటూ పేర్ని నాని చేసిన వ్యాఖ్యల పై స్పందిస్తూ, తెలుగుదేశం పార్టీ కార్యాలయం తగలబెట్టిన సమయంలో తాను ఏ పార్టీలో ఉన్నానో నాని గుర్తు తెచ్చుకోవాలని, తానెప్పుడూ అక్రమ కేసులు పెట్టలేదని స్పష్టం చేశారు. పేర్ని నాని మాట్లాడే మాటతీరు సభ్య సమాజం తలదించుకునేలా ఉందని అన్నారు. తన తండ్రి రాజకీయ వారసత్వాన్ని నాని అగౌరవ పరుస్తున్నారని, ఆయన తండ్రి బ్రతికి ఉంటే ఇలాంటి భాషను ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించేవారు కాదని పేర్కొన్నారు. తాను వందల కోట్లు పన్నులు చెల్లించే స్థాయిలో ఉన్నానని, దివాళా తీసింది ఎవరో మై నేత వెబ్ సైట్ లో ఆస్తుల వివరాలు పరిశీలిస్తే అర్థమవుతుందని ఎద్దేవా చేశారు. దివాళా తీసింది తాను కాదని, బియ్యం కుంభకోణం చేసి దోచుకున్నది నువ్వేనంటూ పేర్ని నానిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 2014 ఎన్నికలకు ముందు తన వద్ద డబ్బులు లేవని, ఇల్లు తాకట్టులో ఉందంటూ డ్రామాలు ఆడి కార్యకర్తలతో ధర్నాలు చేయించిన చరిత్ర నానిదే కాదా అని ప్రశ్నించారు. బ్రిటిష్ కాలం నాటి పురాతన మున్సిపాలిటీ అయిన బందరును మంత్రిగా పని చేసినా అభివృద్ధి చేయలేకపోయారని విమర్శించారు. గన్నవరం లోని హెచ్‌సీఎల్ నుంచి వచ్చిన సీఎస్ఆర్ నిధులను బందరు కోసం వినియోగించుకున్న విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. 1994 లో కాంగ్రెస్ టికెట్ రాకపోవడంతో బీఎస్పీ టికెట్ కోసం ఢిల్లీలో తిరిగిన విషయం నిజం కాదా అని నిలదీశారు. గతంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, ఆయన సతీమణి పై పేర్ని నాని చేసిన వ్యాఖ్యల వీడియోలు ఇప్పటికీ అందుబాటులో ఉన్నాయని గుర్తు చేశారు. తాను ఎప్పుడూ వ్యక్తిగత విమర్శలకు తావివ్వలేదని, చంద్రబాబు నాయుడు సతీమణిని విమర్శించినా, జగన్ సతీమణిని విమర్శించినా ఖండించానని, అదే తన సంస్కారమని పేర్కొన్నారు. గన్నవరం, గుడివాడ నియోజకవర్గాల గెలుపు కోసం ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగువారు ఆసక్తిగా ఎదురు చూశారని అన్నారు. అక్కడ అభ్యర్థులు మారుతారంటూ ప్రచారం చేయడం పేర్ని నాని దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని విమర్శించారు. అక్కడ అభ్యర్థులను మారుస్తారని నీకేమైనా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ చెప్పారా అంటూ ఘాటుగా ప్రశ్నించారు. దోచుకున్న అవినీతి సొమ్మును నాని జాగ్రత్తగా దాచుకోవాలని ఎద్దేవా చేశారు. పవన్ కళ్యాణ్‌ను విమర్శిస్తే తన స్థాయి పెరుగుతుందని నాని భావిస్తున్నారని, కానీ ఆయన మాట్లాడుతున్న తీరు ఒక బ్రోకర్‌లా ఉందని ఘాటుగా విమర్శించారు.

# నియోజకవర్గం సమస్యల పై ముఖ్యమంత్రి ని కలిసిన సుందరపు



**యలమంచిలి, పెన్ సత్తా, జూన్ 03:** శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను కలిసి నియోజకవర్గం లోని కీలక సమస్యల పై చర్చించి విజ్ఞాపన పత్రాలు సమర్పించారు.ముఖ్యంగా గత రెండు సంవత్సరాలుగా రాంబిల్లి మండలం లోని శారదా నది దిగువ ప్రాంత ప్రజలు తీవ్ర ఆందోళనలో జీవిస్తున్నారని ఎమ్మెల్యే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. గత భారీ వర్షాలకు శారదా నది గట్టులు కొట్టుకుపోవడంతో, రాబోయే వర్షాకాలంలో ఎలాంటి ప్రమాదం జరుగుతుందోనన్న భయాందోళనల మధ్య ప్రజలు జీవిస్తున్నారని వివరించారు. శారదా నది చివరి ప్రవాహ ప్రాంత మైన రాంబిల్లి మండల పరిసరాల్లో పటిష్టమైన గట్టులు లేకపోవడంతో ఆస్తి, ప్రాణ నష్టాల ప్రమాదం పొంచి ఉందని పేర్కొంటూ, రాబోయే వర్షాకాలానికి ముందే గట్టుల పునర్నిర్మాణ పనులను పూర్తి చేసి ప్రజలను భయాందోళనల నుంచి కాపాడాలని ఎమ్మెల్యే కోరారు. ఈ వినతి పై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి, శారదా నది గట్టుల బలోపేతానికి అవసర మైన చర్యలు తీసుకుని పనులను త్వరితగతిన చేపట్టేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇందుకు ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

# కన్నకొడుకు అంత్యక్రియలకు నిందితుడికి అనుమతి.







**మానవత్వాన్ని చాటుకున్న అనకాపల్లి జిల్లా ఎస్పీ.**

**పోలీస్ యంత్రాంగానికి కుటుంబ సభ్యులు, గ్రామస్తుల హృదయపూర్వక కృతజ్ఞతలు.**

**వి.మాడుగుల, పెన్ సత్తా జూన్ 03:**
మండలం లోని, జంపెన గ్రామం,
చట్టాన్ని అమలు చేయడం లోనే కాదు, ఆపదలో ఉన్నప్పుడు మానవత్వాన్ని చాటడంలోనూ తాము ఎప్పుడూ ముందే ఉంటామని అనకాపల్లి జిల్లా పోలీసులు మరోసారి నిరూపించారు. పిట్ ఎన్‌డిపిఎస్ చట్టం కింద విశాఖపట్నం సెంట్రల్ జైలులో రిమాండ్‌లో ఉన్న నిందితుడు పెచ్చేటి రాజు (అలియాస్ మహాలక్ష్మినాయుడు)కు తన కుమారుని అంత్యక్రియల్లో పాల్గొనేందుకు మానవతా దృక్పథంతో ఒకరోజు తాత్కాలిక బెయిల్ (పరోల్) మంజూరు చేయించడంలో అనకాపల్లి జిల్లా పోలీస్ యంత్రాంగం చూపిన చొరవ పై సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి. అనకాపల్లి జిల్లా, వి.మాడుగుల మండలం, జంపెన గ్రామానికి చెందిన పెచ్చేటి రాజు గంజాయి అక్రమ రవాణా కేసులో నిందితుడిగా ఉంటూ, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు ఈ ఏడాది జనవరి 12 న పిట్ ఎన్‌డిపిఎస్ చట్టం కింద అరెస్ట్ అయి విశాఖపట్నం సెంట్రల్ జైలులో శిక్ష అనుభవిస్తున్నాడు.

?కాగా, గత మే 31 వ తేదీన జరిగిన ఒక ఘోర రోడ్డు ప్రమాదంలో రాజు పెద్ద కుమారుడు పెచ్చేటి సాయి కిరణ్ (17) అక్కడి కక్కడే మరణించాడు. మూడేళ్ల క్రితమే రాజు చిన్న కుమారుడు జితేంద్ర అనారోగ్యంతో మరణించగా, ఇప్పుడు పెద్ద కుమారుడు కూడా రోడ్డు ప్రమాదంలో చనిపోవడంతో ఆ కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. భర్త జైలులో ఉండి, ఇద్దరు కొడుకులు దూరమవడంతో రాజు భార్య లక్ష్మి పుట్టెడు దుఃఖంలో మునిగిపోయింది. విషయం తెలిసి

? పోలీసుల తక్షణ స్పందనతో మానవత్వం చాటుకున్నారు. కన్నకొడుకు చివరి చూపు కైనా తండ్రిని తీసుకురావాలని కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు వి.మాడుగుల ఎస్ఐ నారాయణ రావు, కె.కోటపాడు సిఐ కృష్ణ గార్లను ఆశ్రయించారు. ఈ విషయాన్ని వారు తక్షణమే జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా కి, అదనపు ఎస్పీ ఎల్.మోహన రావు కి నివేదించారు. పరిస్థితి యొక్క తీవ్రతను, కుటుంబంలోని విషాదాన్ని గమనించిన ఎస్పీ వెంటనే స్పందించి, హుటాహుటిన రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులకు నివేదిక పంపారు. ఎస్పీ ప్రత్యేక చొరవతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం (రెవెన్యూ, ఎక్సైజ్ శాఖ) జూన్ 2 వ తేదీన అత్యవసరంగా జీవో జారీ చేస్తూ, నిందితుడు పెచ్చేటి రాజుకు ఒకరోజు కారాగారం నుండి తాత్కాలిక విడుదల (పర్మిషన్ ఫర్ వన్ డే టెంపరేరి రిలీజ్ ) మంజూరు చేసింది.

ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం, తగిన పోలీస్ భద్రత (ఎస్కార్ట్) నడుమ పెచ్చేటి రాజు ఈరోజు (జూన్ 3న) జంపెన గ్రామానికి చేరుకుని, తన కుమారుడు సాయి కిరణ్ అంత్యక్రియలలో పాల్గొని అంతిమ సంస్కారాలు నిర్వహించాడు.

?ఈ కష్టసమయంలో చట్టపర మైన నిబంధనలు ఉన్నప్పటికీ, కేవలం మానవతా దృక్పథంతో స్పందించి, కన్నకొడుకును ఆఖరిసారి చూసుకునే భాగ్యాన్ని కల్పించినందుకు అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా కి, అదనపు ఎస్పీ ఎల్.మోహన రావు కి, కె.కోటపాడు సిఐ కి, వి.మాడుగుల ఎస్ఐ కి, పోలీస్ సిబ్బందికి పెచ్చేటి రాజు కుటుంబ సభ్యులు, భార్య లక్ష్మి, జంపెన గ్రామ ప్రజలు హృదయపూర్వక కృతజ్ఞతలు మరియు ధన్యవాదాలు తెలియజేసారు.

పోలీస్ శాఖ కేవలం శిక్షించడమే కాదు, గుండె కోతకు గురైన కుటుంబానికి అండగా నిలబడి మానవత్వాన్ని కాపాడగలదని నిరూపించిన జిల్లా పోలీసులకు గ్రామస్తులంతా సెల్యూట్ చేస్తున్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి ఎల్‌ఓసీలను లబ్ధిదారులకు అందజేసిన యార్లగడ్డ.





**విజయవాడ, పెన్ సత్తా, జూన్ 03:**ఆపత్కాలంలో పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరంలా నిలుస్తోందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. బుధవారం విజయవాడ లోని తన కార్యాలయంలో వివిధ ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ వైద్య ఖర్చులు భరించలేని పరిస్థితుల్లో ఉన్న ఇద్దరు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన లెటర్స్ ఆఫ్ క్రెడిట్ (ఎల్‌ఓసీ)లను ఆయన స్వయంగా అందజేశారు. గన్నవరం మండలం పురుషోత్తపట్నం గ్రామానికి చెందిన జంపాన లక్ష్మికి వైద్య చికిత్స నిమిత్తం రూ.67,879 విలువైన ఎల్‌ఓసీని, నున్న గ్రామానికి చెందిన మేదండి నవ్యశ్రీకి చికిత్స కోసం రూ.2,04,396 విలువైన ఎల్‌ఓసీ పత్రాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ పేదలు, మధ్యతరగతి కుటుంబాలు ఆర్థిక ఇబ్బందుల కారణంగా కార్పొరేట్ వైద్యానికి దూరం కాకూడదన్న సంకల్పంతో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సహాయం అందేలా నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. అత్యంత క్లిష్ట సమయంలో తమకు ఆర్థికంగా అండగా నిలిచి, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఎల్‌ఓసీలు మంజూరయ్యేలా ప్రత్యేక చొరవ చూపిన ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావుకు లబ్ధిదారులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# మధ్యాహ్న భోజన పథకం కార్మికులు సమస్యలు పరిష్కరించాలి సిఐటియు



**అచ్చుతాపురం, పెన్ సత్తా, జూన్ 03:**మధ్యాహ్నం భోజనం పథకం, కార్మికుల సమావేశం అచ్చుతాపురం లో జరిగింది. ఈ సమావేశం కు సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్ రాము, సిఐటియు మండల కన్వీనర్ కె. సోము నాయుడు హాజరై మాట్లాడుతూ స్మార్ట్ కిచెన్ లు రద్దు చేయాలని, మధ్యాహ్నం భోజనం కార్మికులను కార్మికులుగా గుర్తించి గుర్తింపు కార్డులు ఇవ్వాలని, మెను చార్జీలు ధరల పెరుగుదలకు అనుగుణంగా బడ్జెట్ పెంచాలని, కార్మికుల వేతనాలు పెంచి, ప్రతినెల 5 వ తేదీ లోపు వేతనాలు చెల్లించాలని అన్నారు. కనీస వేతనాలు వర్తింప జేయాలని, స్కూల్లో పని భారం పెరుగుతున్నందున ఆసుపత్రికి వెళ్లడానికి కూడా సెలవు మంజూరు కావడం లేదని, ఉద్యోగ భద్రత కల్పించాలని, పి.ఎఫ్, ఈ.ఎస్.ఐ, సౌకర్యం కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని కోరారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకం మండల కమిటీ ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా సత్యవతి, కార్యదర్శిగా మాణిక్యం, మరో ఎనిమిది మంది సభ్యులు తో కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సత్యవతి, రాము, వరలక్ష్మి, రమణమ్మ, అప్పల నరసమ్మ, లక్ష్మీ, తదితర మధ్యాహ్నం భోజనం పథకం, కార్మికులు అందరూ పాల్గొన్నారు.

## వెన్నుపోటుకు రెండేళ్లు పోస్టర్ ఆవిష్కరణ.

పాల్గొన్న నియోజకవర్గ వైయస్సార్ పార్టీ సమన్వయకర్త సాడి.శ్యాంప్రసాద్ రెడ్డి



**ఇచ్చాపురం పెన్ సత్తా, జూన్ 03** శ్రీకాకుళం జిల్లా ఇచ్చాపురం నియోజకవర్గం వైయస్సార్ పార్టీకార్యాలయంలోనియోజకవర్గ సమన్వయకర్త సాడి.శ్యాంప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో "వెన్నుపోటుకు రెండేళ్లు"కార్యక్రమాల పోస్టర్ నియోజకవర్గముఖ్యనాయకులు సమక్షంలోఘనంగా విడుదల చేయడమైనది.ఈ సందర్భంగా శ్యాం ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూప్రజావ్యతిరేకత కూడగట్టుకున్న ఈకూటమి ప్రభుత్వంపైప్రజావ్యతిరేకతకు నిదర్శనంగా ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.జూన్4వ తేదీన ఇచ్చాపురం మండలం,పట్టణ వైయస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలుమండలకేంద్రంలోకవిటి,కంచిలి,సోంపేటమండల నాయకులు,కార్యకర్తలు ఆయా మండల కేంద్రాల్లో నిరసనకార్యక్రమం చేయాలని నిర్ణయించారు.జూన్8,9తేదీల్లో నియోజకవర్గంలోని తటస్థులైన మేధావులు, సాధారణ పౌరులు మీడియా వారితో కలిసి టౌన్ హాల్లో సమావేశం కంచిలి మండల కేంద్రంలో నిర్వహించాలని, అలాగే జూన్ 12వ తేదీ ఉదయం 10 గంటలకు ఇచ్చాపురం నియోజకవర్గ వైయస్సార్ పార్టీ ముఖ్య కార్యాలయం నుండి రాజశేఖర్ రెడ్డి విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించాలని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో వైఎస్సార్ పార్టీ బీసీ విభాగం రాష్ట్ర కార్యదర్శి నర్తు.నరేంద్ర, ఇచ్చాపురం,కంచిలిఎంపీపీలు బోర.పుష్ప,పైల.దేవదాసు రెడ్డి,సోంపేట జడ్పిటిసి తడక.యశోద, శ్రీకాకుళం జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు ఉలాల. భారతీదివ్య,ఇచ్చాపురం మున్సిపల్ మాజీచైర్ పర్సన్ పిలక.రాజ్యలక్ష్మి,కంచిలి జడ్పిటిసిప్రతినిధి ఇప్పిలి. కృష్ణారావు,తడక.జోగారావు, నియోజకవర్గ పోలింగ్ బూత్ కన్వీనర్ సాలిని.గాంధీ,మాజీ జడ్పిటిసిదక్కత.నూకయ్య రెడ్డి,సల్ల.దేవరాజు,ఇచ్చాపురం మండలపార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి,పట్టణపార్టీఅధ్యక్షులు,బలివాడి.ప్రకాశరావు పట్నాయక్ మరియు నియోజకవర్గ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విత్తన గుళికలు తయారీ పై రైతులకు అవగాహన




**కవిటి పెన్ సత్తా, జూన్ 03** మండలంలో బెలగాం గ్రామ పంచాయతీలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు విత్తన గుళికలు తయారీపై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఎల్ నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని రైతులు నష్టపోకుండా ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా ఈ విత్తన గుళికలు సాగును ప్రోత్సహించేందుకు బెలగం గ్రామంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహిస్తూ, రైతుల సమక్షంలో ఈవిత్తన గుళికలు తయారీ విధానం, ఉపయోగాలు వివరించడం జరిగిందని డిఎంఎంటి తులసయ్య పేర్కొన్నారు.ఈ విదానం ద్వారా రైతులకు తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రయోజనం పొందవచ్చని,భూమిలో స్థిరకార్బానం పెరిగి మొక్కలకు అవసరమైన పోషకాలు సమృద్ధిగా అందుతాయని వివరించారు. నేలలో సూక్ష్మజీవులు వృద్ధి చెంది భూసారంపెరగడంతోపాటుపంటలు దిగుబడి పెరుగుతుంది.అలానే ఈ విత్తన గుళికలు వినియోగం వల్ల చీడపీడల నుంచి విత్తన రక్షణ పొందడమే కాకుండా నేలలొ తేమశాతం నిలిచి జీవవైవిద్యం పెరుగుతుందని వివరించడం జరిగింది.ఈకార్యక్రమంలొప్రకృతి వ్యవసాయ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

## గోవాడ షుగర్ ఫ్యాక్టరీ ని కాపాడుకుందాం...

చోడవరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కామిరెడ్డి పాత్రు నాయుడు...



**చోడవరం పెన్ సత్తా, జూన్ 03:**నాటి కాంగ్రెస్ పాలకుల హయాంలో దిన దిన అభివృద్ధి చెందుతూ లక్షలాది కుటుంబాలకు ఉపాధి కల్పిస్తూ చుట్టూ పక్కల ప్రాంతాల నుంచి మన ప్రాంతానికి వలసలు తీసుకొచ్చినటువంటి చక్కెర కర్మాగారం నేడు వెలవెల పోతూ రాష్ట్రానికి తలమానికైనటువంటి కర్మగారం నేడు నిరుపమానమై నాయకురా పరాకాష్టకు బలైపోతూ ఉపాధి కాదు కదా కష్టపడిన కష్టాన్ని రైతుల రక్తాన్ని దోచేటటువంటి రాబందుల రాక్షస పాలన పారద్రోలి మన కర్మాగారం రక్షించుకొనుటకై రైతులు కార్మికులు నడుము కట్టి కలిసికట్టుగా కదిలి రావాలని పిలుపునిచ్చారు కాంగ్రెస్ పార్టీ చోడవరం నియోజవర్గం ఇంచార్జ్ కామిరెడ్డి పాత్రునాయుడు..

# ఉపమాక వెంకన్న ఆలయంలో రెండు హుండీలు చోరీ





టీటీడీ అధికారుల భద్రతా నిర్లక్ష్యమే కారణమని స్థానికులు ఆరోపణ

**నక్కపల్లి, పెన్ సత్తా, జూన్ 03:** ఉత్తరాంధ్ర ఇలవేల్పు ఉపమాక శ్రీ కల్కి వెంకటేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం అర్ధరాత్రి రెండు హుండీలు చోరీకి గురయ్యాయి. బుధవారం ఉదయం పూజలు నిర్వహించేందుకు వెళ్లిన ఆలయ అధికారులు, అర్చకులు హుండీలు చోరీకి గురైనట్టు గుర్తించారు. దీంతో ఆలయ ఈవో కూర్మేశ్వరరావు స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే నక్కపల్లి సిఐ జె మురళి ఆధ్వర్యంలో పోలీసు బృందం ఉమాక వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని పరిశీలించారు. దొంగతనం జరిగిన ప్రాంతాన్ని ఆయన క్షుణంగా పరిశీలించి వివరాలు సేకరించారు.ఈ సందర్భంగా సిఐ మురళి ఇచ్చిన వివరాల ప్రకారం తెల్లవారుజామున సుమారు 01:10 గంటల సమయంలో, గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు గుడిలోకి ప్రవేశించి, గుడి ముందు ఆలయ మండపంలో ఉన్న స్టీల్ హుండీ, ఆండాళ్ అమ్మవారి సన్నిధి వద్ద ఉన్న స్టీల్ హుండీ మొత్తం రెండు హుండీలను తాళాలు పగలగొట్టి హుండీలలో ఉన్న సుమారు రూ.1,20,000ల వరకు నగదును దొంగిలించుకుని వెళ్లినట్లు ప్రాథమికంగా గుర్తించారు.సదరు రెండు హుండీలలోని చిల్లరను అగంతకులు అక్కడే విడిచిపెట్టి వెళ్లగా, ఆ చిల్లరను లెక్కించగా రూ.29,640లు ఉన్నట్లు నిర్ధారించారు. హుండీలు గత రెండు నెలలుగా లెక్కించకపోవడంతో సుమారుగా ఐదు లక్షలు ఉండవచ్చునని స్థానికులు అంచనా వేస్తున్నారు. ఆలయ అధికారుల నిర్లక్ష్య ధోరణి, పూర్తిస్థాయి భద్రతా చర్యలు లేకపోవడమే ఈ చోరీకి కారణమని స్థానికులు భక్తులు ఆరోపిస్తున్నారు. ఆలయ అధికారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నక్కపల్లి సీఐ జె.మురళి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో భాగంగా జిల్లా క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్, అనకాపల్లి జిల్లా క్రైమ్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. ఆలయ అధికారులు, అర్చకులు వద్ద నుండి వివరాలు సేకరించారు.



**గుడి వెనక దొరికిన భక్తుల కానుకలు**

స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులు ముడుపులు, బంగారు,వెండి కానుకలు హుండీల్లో వేస్తుంటారు. గత ఆరేళ్లగా ఆలయ హుండీలో నగదును లెక్కించి భక్తులు సమర్పించిన వెండి, బంగారు ఆభరణాలు మూటగట్టి హుండీలోనే భద్రపరుస్తున్నారు. ఉండి చోరీలో నగదు తో పాటు కానుకల మూటను కూడా దొంగలించారు. పోలీసులు, క్లూస్ టీం ఆలయ పరిసరాలను పరిశీలించగా స్వామివారి ఆలయం వెనక భక్తులు సమర్పించిన కానుకల మూటను వదిలి వెళ్ళినట్టు గుర్తించి వాటిని ఆలయ అధికారులకు అప్పగించారు. ఈ చోరీకి పాల్పడిన వారిని తొందరలోనే పట్టుకునేందుకు అన్ని చర్యలు చేపట్టామని పోలీసులు తెలిపారు.





# అనుమానిత వ్యక్తులను గుర్తిస్తే సమాచారం ఇవ్వండి





సీసీ ఫుటేజీ ఫోటోలను విడుదల చేసిన పోలీసులు

**నక్కపల్లి, పెన్ సత్తా, జూన్ 03:** ఉప్మాక శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో జరిగిన హుండీ దొంగతనంనకు పాల్పడిన వ్యక్తులకు సంబంధించి సీసీటీవీ ఫుటేజీలో నమోదైన అనుమానిత వ్యక్తుల చిత్రాలను బుధవారం పోలీసులు విడుదల చేశారు. ఈ చిత్రాలలో ఉన్న వ్యక్తులను ఎవరైనా గుర్తించిన లేదా వారి గురించి ఏదైనా సమాచారం తెలిసినట్లయితే వెంటనే నక్కపల్లి సీఐ లేదా నక్కపల్లి పోలీస్ స్టేషన్ ను సంప్రదించి సమాచారం అందించాలని పోలీసులు ప్రజలకు తెలియజేశారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎవరికి ఎటువంటి ఇబ్బంది కలగదని వారు తెలిపారు.

# హుకుంపేట గ్రామంలో స్వచ్ఛ పధకం.



జిల్లా కలెక్టర్ నిషాంతి

**హుకుంపేట/అల్లూరి జిల్లా పెన్ సత్తా, జూన్ 03:**

బుధవారం ఉదయం హుకుంపేట మండలం కొంతిలి గ్రామ ప్రాంతంలో రోడ్డులో స్వచ్ఛపథం కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిషాంతి. టి, డి ఎల్ పి ఓ పి ఎస్ కుమార్, ఇతర మండల స్థాయి అధికారులతో కలిసి స్వచ్ఛ పదం కార్యక్రమంలో పాల్గొన్నారు .

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛ పథం' అనేది ప్రతి బుధవారం తప్పనిసరిగా గ్రామం పంచాయతీ లలో నిర్వహించే ఒక నిరంతర పారిశుధ్య ఉద్యమం అని పంచాయతీల్లో రోడ్ల పక్కన చెత్త కుప్పలను తొలగించడం, గ్రామాల్లో పారిశుధ్యాన్ని మెరుగుపరచడం, స్థిరమైన ఘనవ్యర్థాల నిర్వహణ వ్యవస్థను బలోపేతం చేయడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం అన్నారు. గ్రామంలో ప్రజల భాగస్వామ్యంతో రోడ్ల ప్రక్కన చెత్త కుప్పలు, ప్లాస్టిక్ వ్యర్థాలు తొలగించడం, సేకరించిన వ్యర్థాలను గ్రామాల్లోని వ్యర్థ నిర్వహణ కేంద్రాలకు తరలించి అక్కడ తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి, తడి చెత్తతో ఎరువుల తయారీ, పొడి చెత్తతో రీసైక్లింగ్ ప్రక్రియను చేపట్టడం ద్వారా పర్యావరణానికి మేలు చేయడమే కాకుండా, చెత్త ద్వారా సంపదను సృష్టించే దిశగా అడుగులు వేయాలని, కంపోస్ట్ ద్వారా వచ్చే ఆదాయాన్ని పంచాయతీ అభివృద్ధికి వినియోగించుకోవాలని సూచించారు. అందునుండి వచ్చే ఆదాయాన్ని పంచాయతీలకు ఖర్చు చేసుకోవచ్చని, తడి చెత్త ద్వారా తయారు చేసే వర్మ కంపోస్టు ను ఎరువుగా మార్చుకొని వినియోగించుకుంటే, వాటి ద్వారా వచ్చే ఆదాయాన్ని కొంతమందికి ఉపాధి కల్పించవచ్చని, వర్మి కంపోస్టులో పనిచేసే వారికి లబ్ది చేకూరుస్తుందని తెలిపారు.

కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారిపి ఎస్ కుమార్, మండల్ పంచాయతీ అధికారులు,సచివాలయం సిబ్బంది,పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## దమ్ముంటె కాంగ్రెస్ మంత్రులు మార్కెట్ యార్డును సందర్శించి రైతులకు న్యాయం చేయాలి:మాజీ మంత్రి ఎర్రబెల్లి.



**పాలకుర్తి పెన్ సత్తా, జూన్ 03** జనగామ జిల్లా:పాలకుర్తి నియోజకవర్గ పరిసర గ్రామాల రైతులు అకాల వర్షంతో పండించిన వరిధాన్యం నేలపాలై ఇబ్బందులు పడుతున్నామని రైతులు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు దృష్టికి తీసుకెళ్లగా వారు వెంటనే స్పందించి పాలకుర్తి మండలకేంద్రంలని చాకలి ఐలమ్మ మార్కెట్ యార్డ్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలకుర్తి మార్కెట్ యార్డ్ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం రైతులకు విత్తనాలు, ఎరువులు ఇవ్వలేకపోతోందని,సకాలంలో రైతుబంధు ఇవ్వకపోగా కనీసం పండిన పంటను మద్దతు ధరకు కొనే పరిస్థితిలో కూడా లేదని,ఇది ముమ్మాటికీ రైతు వ్యతిరేక ప్రభుత్వమని,వారం రోజుల నుంచి పడిగాపులు కాస్తున్నామని రైతులు కన్నీరు పెట్టుకుంటున్నారని,ఈ ప్రభుత్వం ఇప్పటికైనా మొద్దు నిద్ర వీడాలని మండిపడ్డాడు.సంచులు లేవని, లారీలు సరిగా రావటం లేదని రైతులు తమ బాధ తెలపగా జనగామ జిల్లా కలెక్టర్ గారికి ఫోన్ చేశారు.ఆరుగాలం కష్టపడ్డ రైతుల వడ్లు కూడా రోడ్ల మీదనే ఉన్నాయని,ఎన్నికల ముందు రైతు డిక్లరేషన్ లో ప్రతి పంటకు బోనస్ ఇస్తామన్న కాంగ్రెస్ ఇప్పుడు బోనస్ ఎగ్గొట్టి ఆ మాటను బోగస్ చేసిందని,గత యాసంగి బోనస్ వెంటనే విడుదల చేయాలని,ఈ ప్రభుత్వం కరెంటు ఇవ్వరు, రైతుబంధు వేయరు, బోనస్ ఇవ్వరు, పండిన పంటను మద్దతు ధరకు కొనరని,ఇప్పటికైనా ఈ ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి కొనుగోలు వేగవంతం చేసి రైతులని ఆదుకోవాల్సిందిగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు పసునూరి నవీన్,నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు,యువజన నాయకులు,ప్రజా ప్రతినిధులు,రైతులు,పాల్గొన్నారు.

## తండ్రిని కోల్పోయిన చిన్నారులకు బాసటగా నిలిచిన అమ్మ చారిటబుల్ ట్రస్ట్..



**పాలకుర్తి పెన్ సత్తా, జూన్ 03**జనగామ జిల్లా:పాలకుర్తి మండలం,ఎల్లారాయిని తోర్రుర్ గ్రామానికి చెందిన గాధారి సోమనర్సయ్య అనారోగ్యంతో ఇటీవల మరణించగా ఈ రోజు వారి ఇంటికి వెళ్ళి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అమ్మ చారిటబుల్ ట్రస్ట్ తరుపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ధైర్యం చెప్పి 25 కేజీల బియ్యం,కూరగాయలు,నిత్యావసరాలను ట్రస్ట్ చైర్మన్ యతిపతి శ్రీకాంత్, జనరల్ సెక్రటరీ జీడి హరీష్ అందజేశారు.ఈ కార్యక్రమానికి సహకరించిన ట్రస్ట్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కోశాధికారి ఒర్రె కుమారస్వామి,గోనె కిరణ్,మృతుడి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన అన్నదాత ఫర్టిలైజర్ పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్



**టేక్మాల్ పెన్ సత్తా, జూన్ 03** రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ నాణ్యమైన విత్తనాలు అందించి రైతన్నల అభ్యున్నతికి సహకరించాలని టేక్మాల్ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ సుధాకర్ మండల తసిల్దార్ తులసిరాం టేక్మాల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మ రమేష్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కుసంగి గ్రామ సర్పంచ్ సంగమేశ్వర్ గౌడ్ సూచినరు ఎల్లంపల్లి గ్రామ యువ నాయకులు చాతగిరి సంగమేశ్వర్ టేక్మాల్ మండల కేంద్రంలోని గొల్లగూడెం యందు నూతనంగా ఏర్పాటు చేసిన అన్నదాత ఫర్టిలైజర్ పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ షాప్ ను బుధవారం నాడు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి సాగర్, టేక్మాల్ మాజీ సర్పంచ్ పాపయ్య, సీనియర్ నాయకులు లక్ష్మణ్, మైనార్టీ నాయకులు మజర్, ఎస్టి సెల్ అధ్యక్షులు సేవాలాల్, వివిధ గ్రామాల సర్పంచులు, మండల సీనియర్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, రైతన్నలు, యువజన నాయకులు, సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అట్టహాసంగా యతిరాజారావు పార్క్ లో ప్రపంచ సైకిల్ దినోత్సవం.

**మహబూబాబాద్ జిల్లా పెన్ సత్తా, జూన్ 03**కేంద్ర ప్రభుత్వం మేర యువ భారత్ వరంగల్ కేంద్రం వారి ఆధ్వర్యంలో ప్రపంచ సైకిల్ దినోత్సవం కార్యక్రమం బుధవారం మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కెంద్రంలోని యతిరాజారావు పార్కులో నిర్వహించడం జరిగింది అని ప్రోగ్రాం కోఆర్డినేటర్ నవీన్ యాదవ్ తెలిపారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తొర్రూరు మున్సిపాలిటీ చైర్మన్ తునం శ్రవణ్ కుమార్‌లి హాజరై మాట్లాడుతూ నేడు మనం జూన్ 3వ తేదీన ప్రపంచ సైకిల్ దినోత్సవాన్ని (ఔశీతీశ్రీ౨ దీఱఎఎశ్రీవ ఋఎ) జరుపుకోవడానికి ఇక్కడ సమావేశమయ్యాము. ఐక్యరాజ్యసమితి (ఖచీ) సైకిల్ యొక్క ప్రాముఖ్యతను గుర్తించి, 2018లో అధికారికంగా ఈ దినోత్సవాన్ని ప్రకటించింది. అప్పటి నుండి, ప్రతి సంవత్సరం మనం ఈ రోజున సైక్లింగ్ వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన పెంచుకుంటున్నాము.మనం ఈ రోజుల్లో మోటారు వాహనాలను విపరీతంగా వాడుతున్నాం. దీనివల్ల సమయం ఆదా అవుతుండొచ్చు కానీ, కాలుష్యం పెరిగిపోతోంది. అంతేకాకుండా, వ్యాయామం లేకపోవడం వల్ల చిన్న వయస్సులోనే అనేక ఆరోగ్య సమస్యలు వస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో సైకిల్ మనకు ఒక గొప్ప వరం లాంటిది.రోజూ క్రమం తప్పకుండా సైకిల్ తొక్కడం అలావాటూ చెసుకోవాలి అని వారు మాట్లాడటం జరిగింది.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సోమా రజిని రాజశేఖర్ గారు మరియు మున్సిపల్ కమిషనర్ వక్కల శ్యాంసుందర్ మరియు వార్డు ఆఫీసర్లు ముస్తఫా, రవీందర్ ,ఉమేష్ మరియు మున్సిపల్ సిబ్బంది మరియు సైకిల్ ప్రియులు మరియు పట్టణ ప్రజలు తదితరులు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.







## గ్రామసభల నిర్వహణపై అధికారులకు దిశానిర్దేశం చేసిన ఎమ్మార్వో



తహసీల్దార్ కార్యాలయంలో జీపీఓలతో సమీక్ష సమావేశం

**(మహబూబాబాద్ జిల్లా పెన్ సత్తా, జూన్ 03** రేపటి నుంచి మండలంలోని గ్రామాల్లో నిర్వహించనున్న గ్రామసభలను విజయవంతంగా నిర్వహించేందుకు మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం తహసీల్దార్ కార్యాలయంలో ఈరోజు జీపీఓలు (గ్రామ పంచాయతీ అధికారులు)తో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో తహసీల్దార్ గ్రామసభల నిర్వహణ విధానం, పాటించాల్సిన నిబంధనలు, సభల్లో చర్చించాల్సిన అంశాలు, ప్రజల నుంచి వినతులు స్వీకరించే విధానం తదితర అంశాలపై అధికారులకు వివరించారు. గ్రామసభలు పారదర్శకంగా, ప్రజల భాగస్వామ్యంతో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే గ్రామాల్లో అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలు, ప్రజా సమస్యల పరిష్కారం వంటి అంశాలపై గ్రామసభల్లో విస్తృతంగా చర్చించాలని తెలిపారు. ప్రతి గ్రామసభకు సంబంధించి అవసరమైన ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని, సమావేశాల వివరాలను రికార్డు చేసి సంబంధిత ఉన్నతాధికారులకు నివేదికలు సమర్పించాలని ఆదేశించారు.

గ్రామసభల ద్వారా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని తహసీల్దార్ సూచించారు. ఈ సమావేశంలో మండల స్థాయి అధికారులు, జీపీఓలు మరియు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## తక్షణమే రోడ్డు పనులు ప్రారంభించాలి ఏఐఎస్ఎఫ్, విజెఎస్





**అడ్డగూడూర్ మండల పెన్ సత్తా, జూన్ 03**
గురజాల నుండి జానకిపురం వరకు శంకుస్థాపన చేసి వదిలివేసిన బిటీ రోడ్డు పనులు పూర్తి చేయాలని ఏఐఎస్ఎఫ్,వి జె ఎస్ ఆధ్వర్యంలో మానాయికుంట ఠ రోడ్ నుండి అడ్డగూడూరు తాసిల్దార్ కార్యాలయం వరకు పాదయాత్ర నిర్వహించడం జరిగింది

అనంతరం స్థానిక తహసిల్దార్ శేషగిరిరావు గారికి మెమొరండం అందజేయడం జరిగింది

ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పుల శాంతి కుమార్ మాట్లాడుతూ నిలిచిన రోడ్డు పనులు ప్రారంభించాలని మే 20వ తేదీన మానాయకుంట ఎక్స్ రోడ్లో ధర్నా నిర్వహించిన గౌరవ తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ స్పందించకపోవడం బాధాకరమని అన్నారు.

ఇప్పుడైనా స్థానిక ఎమ్మెల్యే, స్థానిక ఎంపీ స్పందించి రోడ్లు భవనాలు శాఖ మాత్యుల సహకారంతో ఈ రోడ్డుపైన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు

మూడు జిల్లాలను అనుసంధానం చేసే ఈ రహదారి పనులు నిలిచిపోవడంతో ప్రజలు, వాహనదారులు, విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు

రోడ్డు గుంతలు గుంతలుగా ఉండి ప్రమాదాలు జరుగుతున్నాయని, రానున్న వర్షాకాలంలో రైతులు కూలీలు విద్యార్థులు ఈ గుంతల రోడ్లో ఇబ్బందులు పడుతారని ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ గార్లు చొరవ తీసుకొని రోడ్డు పనులు పూర్తిచేసి రవాణా సౌకర్యం కల్పించాలని కోరారు.

వి జి ఎస్ ఓయూ అధ్యక్షులు చెరుకు శివరాజ్ మాట్లాడుతూ ఇప్పటికైనా రోడ్డు పనులు పూర్తి చేయకపోతే విడతల వారీగా వెల్దేవి గట్టు సింగారం మానాయికుంట గ్రామాల ప్రజలను ఏకం చేసి ఉద్యమాలు చేస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు ఉప్పుల కర్ణాకర్,వంశీ, నిఖిల్, మురళి వి జె ఎస్ నాయకుడు లక్ష్మీ సాయి, సంజు, ముఖేష్, లోకేష్ బి ఆర్ఎస్వి నాయకులు అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్‌లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు సన్మానం



**నిఅడ్డగూడూర్ మండల పెన్ సత్తా, జూన్ 03**ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి జన సమితి అధ్యక్షులు చెరుకు శివరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది.

విద్యార్థుల కృషిని అభినందిస్తూ వారికి ప్రశంసా పత్రాలు, షీల్డులు అందజేసి భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ విద్యార్థులు విద్య ద్వారా సమాజంలో మంచి స్థానం సంపాదించాలని, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. విద్యార్థులను ప్రోత్సహించడం సమాజ బాధ్యత అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో గట్టుసింగారం గ్రామ సర్పంచ్ ఏనుగుతల ఉపేంద్ర నాగరాజు, ఉప సర్పంచ్ చెరుకు నరసింహ, ఒకటో వార్డ్ మెంబర్ ధనుంజయ, రెండో వార్డ్ మెంబర్ మద్ది మహేశ్వర్, ఆరో వార్డ్ మెంబర్ నీలగిరి వెంకటయ్య, ఎనిమిదవ వార్డ్ మెంబర్ మద్ది రేణుక, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్లవెల్లి వీరయ్య, ఏవైసీ అధ్యక్షులు నల్లబెల్లి సైదులు, ఏవైసీ యూత్ కోశాధికారి అల్వాల బాబు, ఏఐఎస్ఎఫ్ యాదాద్రి భువనగిరి కార్యదర్శి ఉప్పుల శాంతికుమార్ గారు, గట్టుసింగారం విద్యా వాలంటీర్ ముప్పిడి సుకన్య గారు, ఆశవర్కర్ మదనమ్మ, విద్యార్థి నాయకులు చెరుకు లక్ష్మిసాయి, పొడిచేడు మురళి, జిల్లా సంతోష్, చిప్పలపల్లి ఆది, జిల్లా ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజ్ పైప్‌లైన్ పనులను పరిశీలించిన మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి..

**రంగారెడ్డి జిల్లా, ఎల్బీనగర్, పెన్ సత్తా, జూన్ 03:**ఎల్బీనగర్ నియోజకవర్గం ఉమ్మడి హయత్‌నగర్ డివిజన్ పరిధిలోని బ్లడ్ బ్యాంక్ కాలనీలో తన హయాంలో మంజూరైన నిధులతో చేపట్టిన భూగర్భ డ్రైనేజ్ పైప్‌లైన్ నిర్మాణ పనులను స్థానిక మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీల అభివృద్ధి, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. భూగర్భ డ్రైనేజ్ వ్యవస్థ ఏర్పాటు ద్వారా మురుగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించడంతో పాటు ప్రజారోగ్య పరిరక్షణకు కూడా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. పనులు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లకు సూచించారు. కాలనీలో అభివృద్ధి పనులు చేపట్టినందుకు బ్లడ్ బ్యాంక్ కాలనీవాసులు మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డిని ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా సమీపంలోని ఖాదీ బోర్డు కాలనీవాసులు తమ కాలనీలో పెండింగ్‌లో ఉన్న భూగర్భ డ్రైనేజ్ పైప్‌లైన్ నిర్మాణ పనులను పూర్తి చేయాలని ఆయనను కోరారు. దీనిపై స్పందించిన కళ్లెం నవజీవన్ రెడ్డి, సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి అవసరమైన నిధులు మంజూరు అయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వీలైనంత త్వరగా పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంటామని కాలనీవాసులకు భరోసా కల్పించారు. డివిజన్ అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్లడ్ బ్యాంక్ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు భానోత్ భాగ్య నాయక్, ఏనుగు మురళీధర్ రెడ్డి, ఆంజనేయులు, వెంకటేష్, వీరేష్, నవీన్ రెడ్డి, ఖాదీ బోర్డు కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు సునీత, నాగిరెడ్డి, యుగేందర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# సంపాదకీయం

యుద్ధం మొదలుపెట్టడం అమెరికాకు చాలా తేలిక. కానీ ముగించడమే ట్రంప్‌నకు సైతం సాధ్యం కావడం లేదు. ఇరాన్‌ను వంచాలని బయల్దేరి.. తానే వంగాల్సిన స్థితిలో చిక్కుకున్న అగ్రరాజ్యాధినేత ముందున్న దారేది?

యుద్ధం ముగించడం మొదలు పెట్టినంత తేలిక కాదన్న సత్యం డొనాల్డ్ ట్రంప్‌కు ఇరాన్ రూపంలో అర్థమైంది. ఫిబ్రవరి 28న అమెరికా, ఇజ్రాయెల్ కలిసి ఇరాన్‌పై దాడులు ప్రారంభించినప్పుడు, తమ అపారమైన వైమానిక శక్తి ముందు తెహ్రాన్ కొద్దిరోజుల్లో మోకరిల్లుతుందని ట్రంప్, నెతన్యాహు నమ్మారు. కాని -ట్రంపునకు అనుభవపూర్వకంగా ఒక విషయం అర్థమైంది, దాదాపు అర్ధశతాబ్దంగా యుద్ధాలు, ఆంక్షలు, ఒంటరితనాన్ని తట్టుకుని నిలబడిన ఇరాన్ అంత సులభంగా విరిగిపోయే వ్యవస్థ కాదని. ఏప్రిల్ 8న కాల్పుల విరమణ ప్రకటన వెలువడింది. అయినా శాంతి దూరంగానే ఉంది. హోర్ముజ్ జలసంధి మూసుకుపోయింది. చర్చలు సాగుతున్నా ఫలితం కనిపించడం లేదు. ట్రంప్ యుద్ధం ఆపాలని కోరుకుంటున్నారు. కానీ ఇరాన్ ఎందుకు తగ్గడం లేదు? ఈ ప్రశ్నకు సమాధానం వెతకాలంటే, అసలు ఈ సంఘర్షణ వెనకున్న శక్తి సమీకరణాలను లోతుగా అర్థం చేసుకోవాలి.

కాల్పుల విరమణ అమలులో ఉన్నప్పటికీ, గల్ఫ్ ప్రాంతంలో ఉద్రిక్తత సన్నగిల్లలేదు. అమెరికా తన నౌకా, వైమానిక దళాలను ఇరాన్ సరిహద్దుల దగ్గరే మోహరించి ఉంచింది -అవసరమైతే దాడి చేయగలమని తెహ్రాన్‌కు గుర్తు చేస్తూ. ఇరాన్ కూడా తన సైన్యాన్ని అప్రమత్తంగా ఉంచింది. అమెరికా, ఇజ్రాయెల్ దాడుల వల్ల కలిగిన నష్టాన్ని పూడ్చుకోవడానికి, సైనిక శక్తిని పునర్నిర్మించుకోవడానికి ఈ కాల్పుల విరమణ సమయాన్ని ఉపయోగించుకుంటోంది. అంటే -ఇరుపక్షాలూ చర్చలు సాగిస్తున్నాయి. అదే సమయంలో యుద్ధానికి సిద్ధంగా ఉన్నాయి. ఈ ద్వంద్వ వైఖరి ఎప్పుడైనా పొరపాటుకు దారితీయవచ్చు, పరిస్థితి అదుపు తప్పవచ్చు!

ఇరాన్ తగ్గడం లేదంటే దానికి గట్టి కారణాలున్నాయి. తమ ఉనికికే ముప్పు వచ్చిందని భావిస్తున్న ఇరాన్ పాలకులు రాయితీలిస్తే అంతర్గతంగా బలహీనంగా కనిపిస్తారు. అర్ధశతాబ్దంగా ఆంక్షలు, యుద్ధాలు, అంతర్జాతీయ ఒంటరితనం తట్టుకుని నిలబడిన వ్యవస్థ -కొన్ని వైమానిక దాడులకు భయపడి మోకరిల్లే అవకాశం లేదు. పైగా, హోర్ముజ్ జలసంధి ఇరాన్ చేతిలో అత్యంత శక్తిమంతమైన ఆయుధం. ప్రపంచ చమురు, గ్యాస్ సరఫరాలో దాదాపు 20 శాతం ఈ జలసంధి గుండా సాగుతుంది. దాన్ని మూసివేయడం ద్వారా ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ఒత్తిడి తెచ్చే సామర్థ్యం తమకుందని ఇరాన్ నిరూపించింది. ఆ సామర్థ్యాన్ని సులభంగా వదులుకోవడానికి ఇరాన్ సిద్ధంగా లేదు. ఏదైనా ప్రతిఫలం లభిస్తే తప్ప.. బహుశా ఆంక్షల సడలింపు లేదా స్తంభింపచేసిన ఆస్తుల పునరుద్ధరణ రూపంలో.


మరోవైపు, ట్రంప్ కూడా తీవ్రమైన ఇరకాటంలో పడ్డారు. ఇరాన్‌తో ఒప్పందం కుదుర్చుకోవాలంటే కొన్ని రాయితీలివ్వాల్సిందే. కానీ అవి ఇవ్వాలంటే సొంత రిపబ్లికన్ పార్టీలోని అతివాద వర్గాలు వ్యతిరేకిస్తాయి. అంతకన్నా ముఖ్యంగా, 2015లో ఒబామా కుదుర్చుకున్న అణు ఒప్పందాన్ని ట్రంప్ తీవ్రంగా విమర్శించారు. తన మొదటి పాలనాకాలంలో దాన్ని రద్దు చేశారు. ఇప్పుడు తాను కుదుర్చుకునే ఒప్పందాన్ని అదేస్థాయిలో చూడటం ట్రంప్‌కు అసలు ఇష్టం లేదు. "నేనే గెలిచాను"

## మింగలేక.. కక్కలేక!

అని ప్రపంచానికి చాటుకోవాలనే అహం.. శాంతి చర్చలకు అవరోధంగా మారింది. ఇజ్రాయెల్ పాత్ర ఈ సమీకరణాన్ని మరింత జటిలంగా చేస్తోంది. బేరూత్‌పై తాను మళ్లీ దాడులు చేస్తానని ఇజ్రాయెల్ ప్రకటించింది. తొలినుంచి ఇరాన్‌తో ఎలాంటి కాల్పుల విరమణకూ నెతన్యాహు అంగీకరించలేదు. అమెరికా, ఇరాన్ మధ్య ఎలాంటి ఒప్పందం కుదిరినా నెతన్యాహు దృష్టిలో అది ఇజ్రాయెల్ ప్రయోజనాలకు విరుద్ధమే. ఈ నేపథ్యంలో అమెరికా, ఇరాన్ మధ్య విస్తృతమైన ఒప్పందం కుదరాలంటే ఇజ్రాయెల్ దాడులూ ఆగాలని ఇరాన్ షరతు పెట్టింది. దాంతో ట్రంప్ ఇప్పుడు నెతన్యాహును నియంత్రించాల్సిన స్థితిలో పడ్డారు. ఇది ఆయనకు ఎంత మాత్రం సరైన పరిస్థితి కాదు.

పాకిస్తాన్, ఖతార్ మధ్యవర్తిత్వంతో చర్చలు జరుగుతున్నాయి. ఇరు పక్షాలూ చర్చలకు అడ్డుపడకుండా జాగ్రత్త పడుతున్నాయి. కానీ "అవగాహనా ఒప్పందం" కుదిరే దిశగా ఇంకా నిర్ణయాత్మకమైన ముందడుగు పడలేదు. గల్ఫ్ ప్రాంతంలోని అరబ్ దేశాలు సైతం ఈ యుద్ధంతో తీవ్రంగా నష్టపోయాయి. ఆ ప్రాంతం స్థిరమైన ఆర్థిక కేంద్రంగా, విదేశీ పెట్టుబడులకు అనువైన స్థలంగా ఉండటంపైనే వాటి భవిష్యత్తు ఆధారపడింది. యుద్ధం ఆ ప్రతిష్టను శిథిలం చేసింది. యూఏఈ, సౌదీ అరేబియా వేర్వేరు వ్యూహాలు అనుసరిస్తున్నాయి. అయినా రెండూ శాంతి పునరుద్ధరణే ఆశిస్తున్నాయి. కానీ, ఈ ప్రాంతీయ ఆకాంక్షలు ట్రంప్-నెతన్యాహు లెక్కలతో ఎక్కడా కలవడం లేదు.

అమెరికా ఇప్పుడు గల్ఫ్ చమురుపై నేరుగా ఆధారపడకపోయినా, అంతర్జాతీయ చమురు మార్కెట్ అమెరికా పెట్రోల్ ధరలనూ నిర్ణయిస్తుంది. హోర్ముజ్ జలసంధి మూసివేత కొనసాగితే అమెరికా ఆర్థిక వ్యవస్థ కూడా దెబ్బతింటుంది. అందుకే జలసంధిని తెరిపించుకోవడం ట్రంప్‌కు అత్యంత అవసరం. కానీ ఇరాన్ అడిగే రాయితీలు ఇవ్వడానికి సొంత పార్టీ అంగీకరించదు. ఒబామాతో పోలిక వస్తుందనే భయం వదలదు. ఈ సంఘర్షణలో చిక్కుకున్న ట్రంప్ ముందరి కాళ్లకు తానే బంధాలు వేసుకున్నట్టయింది. యుద్ధం మొదలుపెట్టే ముందు శత్రువును సరిగ్గా అంచనా వేయడం అత్యంత కీలకం. అర్ధశతాబ్దంగా ప్రతికూలతలను తట్టుకుని నిలిచిన ఇరాన్ వ్యవస్థ నైజాన్ని అర్థం చేసుకోవడంలో ట్రంప్, నెతన్యాహు చేసిన తప్పు.. ఈ రోజు యావత్ప్రపంచం అనుభవిస్తోంది. హర్మూజ్ జలసంధి మూతపడటంవల్ల ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఒడిదుడుకులకు గురవుతోంది. గల్ఫ్ దేశాలు స్తబ్ధతలో కూరుకుపోయాయి. అమెరికా స్వదేశంలో ప్రజావ్యతిరేకత పెరుగుతోంది. ఇప్పుడు శాంతి సాధించాలంటే ట్రంప్ తన అహాన్ని పక్కన పెట్టాలి. నెతన్యాహును నియంత్రించాలి. ఇరాన్ కోరే కొన్ని రాయితీలకు అంగీకరించాలి. ఇవన్నీ రాజకీయంగా ట్రంప్‌నకు చాలా కష్టమైన నిర్ణయాలే. కానీ యుద్ధం కొనసాగించడం మరింత ప్రమాదకరం. బలంతో విరిచేయాలనుకున్న ఇరాన్.. చర్చల బల్లపై సంప్రదింపుల ద్వారా మాత్రమే పరిష్కారమవుతుంది. ఆ వాస్తవాన్ని ఎంత త్వరగా గుర్తిస్తే, ప్రపంచానికి అంత మేలు!



## ఆచరించండి.. అనుకరించకండి!

ప్రపంచవ్యాప్తంగా సక్సెస్ అయిన బిజినెస్ లీడర్లు ఎప్పుడూ ఒకే విషయాన్ని చెబుతుంటారు. వ్యాపారంలో నిలదొక్కుకోవాలంటే నిరంతర ఆవిష్కరణలు, మారుతున్న కాలానికి అనుగుణంగా మారే తత్వం, సొంత ఆలోచనా శైలి ముఖ్యమని. ప్రముఖ ఈ-కామర్స్ దిగ్గజం అలిబాబా కో-ఫౌండర్ జాక్ మా బలంగా నమ్మే సిద్ధాంతమూ ఇదే. యువ పారిశ్రామికవేత్తలు ఇతరుల నుండి నేర్చుకుంటూనే తమకంటూ ప్రత్యేకమైన గుర్తింపు ఎలా సంపాదించుకోవాలో ఎన్నో సందర్భాల్లో వివరించారు. వ్యాపార వ్యూహాలపై ఆయన చెప్పిన అద్భుతమైన మాట ప్రస్తుతం డిజిటల్ ప్లాట్‌ఫారమ్స్‌లో వైరల్ అవుతోంది. "మీరు మీ పోటీదారుల నుండి విషయాలను నేర్చుకోవాలి, కానీ వారిని ఎప్పటికీ బ్లైండ్‌గా కాపీ కొట్టకండి. కాపీ కొట్టారో మీ వ్యాపారం అంతమైపోయినట్లే" అన్నది జాక్ మా మాట. ఆయన చెప్పిన చిన్న మాట వెనుక వ్యాపార విజయానికి సంబంధించిన లోతైన అర్థం దాగి ఉంది. కేవలం ఇతరులను అనుకరించడంవల్ల వృద్ధి ఎలా ఆగిపోతుందో, సొంత ఐడియాలు దీర్ఘకాలికంగా ఎలాంటి లాభాలను తెచ్చిపెడతాయో ఈ సూత్రం ద్వారా తెలుసుకోవచ్చు.

మార్కెట్లో మనతోపాటు పోటీ పడే ఇతరులనుండి విషయాలను గ్రహించడంలో తప్పు లేదు. పోటీదారులు ఎలాంటి మార్కెట్ ట్రెండ్స్ ఫాలో అవుతున్నారు, కస్టమర్ల అవసరాలను ఎలా తీరుస్తున్నారు అనే విషయాలు మంచి అవగాహన కల్పిస్తాయి. ప్రొడక్ట్స్ లేదా సర్వీసులను యథాతథంగా కాపీ కొట్టడంవల్ల కొత్తదనం పూర్తిగా లోపిస్తుంది.

సమాచారాన్ని, నాలెడ్జ్‌ను మన పరిస్థితులకు అనుగుణంగా మార్చుకుని, ఒక సరికొత్త రూపంలో కస్టమర్ల ముందుకు తెచ్చినప్పుడే నిజమైన వృద్ధి సాధ్యమవుతుందని జాక్ మా అంటారు. కాపీ కొట్టడం వల్ల స్వల్పకాలికంగా కొన్ని లాభాలు రావచ్చు కానీ, లాంగ్ రన్‌లో అది సస్టైనబుల్ కాదు. ఎందుకంటే ఒరిజినల్ ఐడియా క్రియేట్ చేసిన వారికి ఉండే క్రెడిబిలిటీ మార్కెట్లో ఎప్పుడూ ప్రత్యేకంగానే ఉంటుంది. ఇక్కడ "కాపీ కొడితే అంతమైపోతారు" అంటే భౌతికంగా కాదు, వ్యాపారంలో లేదా వృత్తిపరమైన జీవితంలో పూర్తిగా వెనుకబడిపోయి పతనం అవుతారని అర్థం.

ఈ సూత్రం ఎందుకు కనెక్ట్ అవుతోంది?

ఇంటర్నెట్ యుగంలో సమాచారం చాలా సులభంగా అందుబాటులోకి వచ్చింది. దీనివల్ల విజయవంతమైన బిజినెస్ మోడల్స్‌ను చాలామంది ఈజీగా కాపీ చేసేస్తున్నారు. అయితే ప్రపంచంలోనే అత్యంత సక్సెస్ అయిన కంపెనీలు, రైటర్లు, క్రియేటర్లు లేదా లీడర్లను గమనిస్తే.. వారు ఇతరుల నుండి ఇన్‌స్పిరేషన్ పొందినా, తమకంటూ ఒక సొంత బ్రాండ్ ఇమేజ్‌ను క్రియేట్ చేసుకున్నారు. జనాలు ఎప్పుడూ ఒరిజినాలిటీ వైపే మొగ్గు చూపుతారు. ఈ సూత్రం కేవలం బిజినెస్ చేసేవారికే కాదు.. విద్యార్థులకు, ఐటీ ఉద్యోగులకు, ప్రొఫెషనల్స్‌కూ వర్తిస్తుంది. రోల్ మోడల్స్ నుండి స్ఫూర్తి పొందడం మంచిదే అయినా, స్వతంత్రంగా ఆలోచించే శక్తిని పెంచుకున్నప్పుడే కెరీర్‌లో ఉన్నత శిఖరాలను అధిరోహించగలరు.

జీవితంలో ఎలా అప్లై చేయాలి?

విజయం సాధించిన వ్యక్తులు లేదా సంస్థల బలాలు, వ్యూహాలను నిశితంగా పరిశీలించాలి. మీ రంగంలోని పోటీదారులు ఏం చేస్తున్నారు, మార్కెట్లో ఎలాంటి లోపాలున్నాయో విశ్లేషించాలి. ఎవరినీ నేరుగా కాపీ చేయకుండా, మీకంటూ ఒక ప్రత్యేక శైలిని, సరికొత్త పద్ధతులను అలవాటు చేసుకోవాలి. కస్టమర్లు ఎదుర్కొనే సమస్యలకు వినూత్నమైన రీతిలో పరిష్కారాలు కనుగొనడంపై దృష్టి పెట్టాలి. ఇతరుల సక్సెస్‌ను ఒక స్ఫూర్తిగా మాత్రమే తీసుకోవాలి తప్ప, దాన్నే ఫైనల్ డెస్టినేషన్ అనుకోకూడదు. మార్కెట్లో ఎప్పుడూ ట్రెండ్‌లో ఉండటానికి నిరంతరం అప్‌డేట్ అవుతూ, కొత్త ఆవిష్కరణలు చేయాలి.

# భయపెట్టడమే గ్రీన్‌కార్డు వ్యూహమా?




అమెరికా గొప్పదనానికి మూలం -ప్రతిభ. ప్రపంచం నలుమూలల నుంచి వచ్చిన మేధావులు, శాస్త్రవేత్తలు, వైద్యులు, ఇంజినీర్లు, పారిశ్రామికవేత్తలు కలిసి నిర్మించిన దేశమది. అమెరికన్ కల అంటే కేవలం సంపద కాదు -అది అవకాశం, గుర్తింపు, భవిష్యత్తు. తరతరాలుగా ఆ కలను నమ్మి వచ్చిన వారే ఈ రోజు అగ్రరాజ్యాన్ని నిలబెడుతున్నారు. కానీ ట్రంప్ యంత్రాంగం ఇప్పుడు ఆ పునాదులనే కదిలిస్తోంది. నేషనల్ సైన్స్ బోర్డ్‌నుంచి 22మంది సభ్యులను తొలగించడం, రెండువేల పరిశోధనా గ్రాంట్లను రద్దు చేయడం, ఫెడరల్ సైన్స్ బడ్జెట్‌లో సగానికిపైగా కోత పెట్టడం.. ఇవన్నీ ఒక్కో పెద్ద దెబ్బ. ఈ నేపథ్యంలో యూఎస్ సిటిజన్‌షిప్ అండ్ ఇమిగ్రేషన్ సర్వీసెస్ (యూఎస్సీఐఎస్) జారీ చేసిన వివాదాస్పద పాలసీ మెమో మరింత పెద్ద కుదుపును సృష్టించింది. ఎనిమిది రోజులకే వెనక్కి తీసుకున్నా, ఆ మెమో విత్తిన అభద్రత బీజం మాత్రం ఇంకా మొలకెత్తుతూనే ఉంది. గత నెల 21న విడుదలైన పాలసీ మెమో సారాంశం ఏమిటంటే -అమెరికాలో ఉంటూ గ్రీన్‌కార్డు కోసం దరఖాస్తు చేసుకునే చట్టబద్ధ మార్గమైన అడ్జస్ట్‌మెంట్ ఆఫ్ స్టేటస్‌ను ఇకపై "అసాధారణ ఉపశమనం" లేదా "పరిపాలనా దయ"గా పరిగణించాలని. హెచ్-1బీ వీసాదారులు, విద్యార్థి వీసాదారులు, కుటుంబ స్పాన్సర్‌షిప్ ద్వారా ఉంటున్నవారు అందరూ దేశం విడిచివెళ్లి, విదేశాలనుంచే శాశ్వత నివాసానికి దరఖాస్తు చేసుకోవాలన్నది దీని అర్థం. చదవడానికి సాధారణంగా అనిపించవచ్చు. కానీ దీని వెనుక దాగిన చట్టపరమైన ప్రమాదాలు అర్థమైనప్పుడు వెన్నులో వణుకు పుడుతుంది.

భారత్‌లాంటి అత్యధిక జనాభా కలిగిన దేశాల పౌరులకు వర్తించే "కంట్రీ క్యాప్స్" విధానం కారణంగా పది లక్షలకుపైగా భారతీయులు ఇప్పటికే దశాబ్దాలుగా గ్రీన్‌కార్డు కోసం వేచి చూస్తున్నారు. ఇప్పుడు వారు దేశం విడిచివెళ్తే ఏం జరుగుతుంది? ఇండియాలోని కాన్సులేట్లలో ఇంటర్వ్యూ కోసమే ఏడాదికిపైగా నిరీక్షించాల్సి వస్తోంది. అంతకుమించి, ఒకసారి అమెరికా గడ్డ విడిచిపెడితే "కాన్సులర్ నాన్-రివ్యూయబిలిటీ" అమలవుతుంది. అంటే కాన్సులర్ అధికారి దరఖాస్తును తిరస్కరిస్తే, దానిపై అప్పీలు చేసుకునే హక్కు కూడా ఉండదు. న్యాయపరమైన పరిష్కారానికి ఎలాంటి మార్గమూ మిగలదు. వీసా గడువు ముగిసిన తరువాత కూడా అమెరికాలో ఉంటున్న కుటుంబ ఆధారిత దరఖాస్తుదారులు దేశం విడిచివెళ్తే, వారిపై స్వయంచాలకంగా పదేళ్ల నిషేధం అమలవుతుంది. ఈ నిజాలన్నీ పక్కనపెట్టి, సాధారణ చట్టబద్ధమైన మార్గాన్నే "దయ"గా నిర్వచించే ఈ మెమో ఒక చట్టపరమైన ఉచ్చు తప్ప మరొకటి కాదు!


మరింత ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే ఈ మెమోకు ఎవరి సంతకమూ లేదు. ఇమిగ్రేషన్ అండ్ నేషనాలిటీ చట్ట నిబంధనలను తారుమారు చేయడానికి ఒక అంతర్గత, అసంతకపు పత్రాన్ని ఆయుధంగా వాడుకోవడం -ఇది చట్టవ్యవస్థపై ఎంత తక్కువ గౌరవమో చెప్తోంది. మెమో ప్రకటన వెలువడిన 48 గంటల్లోనే ఇమిగ్రేషన్ లాయర్లు దాన్ని సవాలు చేసే దిశగా అడుగులు వేయడం ప్రారంభించారు. వ్యాపార సంఘాలు, యూఎస్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ తీవ్రంగా వ్యతిరేకించాయి. మెమోను సమర్థించడానికి ఉదహరించిన ఉదాహరణ కూడా విచిత్రంగా ఉంది. 1974నాటి ఒక కేసు, అందులో మోసానికి పాల్పడి, వైవాహిక స్థితిని తప్పుగా పేర్కొని, స్వచ్ఛందంగా వెళ్లమన్న ఆదేశాలను ఉల్లంఘించిన వ్యక్తి ప్రస్తావన. ఇలాంటి అతి విపరీతమైన కేసును ఉదాహరించి, ఏటా పది లక్షలమంది వినియోగించుకునే చట్టసమ్మత మార్గాన్ని మార్చాలని ప్రయత్నించడం తర్కానికి మించిన వైరుధ్యం.

ఒకవేళ ఈ మెమోలో పేర్కొన్న విధానం పక్కాగా అమలైఉంటే అమెరికా ఏమవుతుందో ఊహించుకోవచ్చు. అమెరికాలో మొత్తం వైద్యుల్లో 25 శాతం అంతర్జాతీయ వైద్య పట్టభద్రులే. అమెరికన్ వైద్య విద్యార్థులు భర్తీ చేయలేని సుమారు పదివేల రెసిడెన్సీ స్థానాలు వీరితోనే నిండుతున్నాయి. గ్రామీణ ప్రాంతాలకు ప్రాణాధారమైన ఇంటర్నల్ మెడిసిన్, సైకియాట్రీ, ఫ్యామిలీ మెడిసిన్ విభాగాల్లో ఈ విదేశీ వైద్యులే దీపస్తంభాల్లా నిలుచున్నారు. అమెరికన్ స్టార్టప్ కంపెనీల్లో 47 శాతం వలసదారులు లేదా వారి మొదటితరం పిల్లలు స్థాపించినవే. స్టెమ్ రంగాల్లో 90 శాతం పోస్ట్ డాక్టోరల్ పరిశోధకులు విదేశీయులే. ఇవి కేవలం గణాంకాలు కాదు.. అమెరికా భవిష్యత్తుకు మూలస్తంభాలు. 2025లో ఒక్క సంవత్సరంలోనే పదివేలకుపైగా పీహెచ్‌డీ స్థాయి పరిశోధకులు సర్కారీ ఉద్యోగాలు వదిలేశారు. ఈ నేపథ్యంలో ఈ మెమో మరింత భయానక సందేశాన్ని పంపింది.

ట్రంప్ యంత్రాంగం ఇమిగ్రేషన్ విషయంలో చేసిన ఆర్భాటపు ప్రకటనలు ఎలా ముగిశాయో గమనిస్తే ఒక నమూనా స్పష్టంగా కనిపిస్తుంది. అమెరికన్ కార్మికులను రక్షించడానికంటూ హెచ్-1బీ వీసా స్పాన్సర్‌షిప్‌పై లక్ష డాలర్ల ఫీజు విధించారు. ఇప్పటివరకు కేవలం 70 యజమానులు మాత్రమే చెల్లించారు. పదిలక్షల డాలర్ల పెట్టుబడితో శాశ్వత నివాసం ఇస్తామన్న "ట్రంప్ గోల్డ్‌కార్డ్" ఒక్కరికైనా దక్కలేదు. ఇప్పుడీ గ్రీన్‌కార్డ్ మెమో కూడా అదే కోవలోది. అమలుకు సాధ్యమా? కాదా? అన్న ప్రశ్న కాదు అసలు సమస్య. చట్టం ద్వారా కాకుండా, భయం ద్వారా వలసదారుల ప్రవర్తనను మార్చాలనే వ్యూహమే ఇందుకు మూలం!

ఆ కోణంలో చూస్తే, ఈ మెమో కొంతవరకు విజయం సాధించిందని చెప్పాల్సి వస్తుంది. ప్రముఖ హైరింగ్ వేదిక "ఇండీడ్" నివేదిక ప్రకారం, అమెరికా ఉద్యోగాలపై విదేశీయుల్లో ఆసక్తి గణనీయంగా తగ్గిపోయింది. అంతర్జాతీయ విద్యార్థుల చేరికలు తగ్గుముఖం పడుతున్నాయి. మేధావులు మరిన్ని స్నేహపూర్వక దేశాలవైపు చూస్తున్నారు. కెనడా, జర్మనీ, ఆస్ట్రేలియాలాంటి దేశాలు వాళ్లను అందిపుచ్చుకుంటున్నాయి. లక్షలాది మంది జీవితాలను ప్రభావితం చేసే విషయాన్ని ఇంత తేలిగ్గా తీసుకోవడం -బాధ్యతారాహిత్యానికి నిదర్శనం.

ఏ దేశమైనా గొప్పదవడానికి కేవలం సంపద, సైనిక బలం మాత్రమే సరిపోవు. ఆ దేశం ప్రతిభను ఎలా చూస్తుందన్నదే అసలు కొలమానం. అమెరికా ప్రపంచంలోని అత్యుత్తమ మేధస్సును ఆకర్షించింది, ఆదరించింది. అందుకే అది నేటికీ అగ్రస్థానంలో నిలుచుంది. ఆ సంప్రదాయాన్ని గాలికి వదిలేస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయి. గ్రీన్‌కార్డ్ మెమో వెనక్కి తీసుకున్నా, దాని వల్ల కలిగిన భయానక ప్రభావం మాత్రం చాలాకాలం కొనసాగుతుంది. ప్రతిభను ఆహ్వానించడం మానేసి, భయపెట్టడం మొదలెట్టిన దేశం -దీర్ఘకాలంలో ఆధిపత్యాన్నే కోల్పోతుందని చరిత్ర స్పష్టంగా చెప్తోంది. ట్రంప్ యంత్రాంగం ఈ హెచ్చరికను వినడానికి సిద్ధంగా ఉందా అన్నదే ఇప్పుడు అందరూ అడుగుతున్న ప్రశ్న. ■




ఎప్పుడైనా ఒంటరిగా కూర్చొని, జీవితంలో మీకేం కావాలో మిమ్మల్ని మీరు ప్రశ్నించుకున్నారా? ఇప్పటివరకూ చేయకపోతే.. ఇవాళే ఆ పని చేయండి. ఓ దీర్ఘకాలిక లక్ష్యాన్ని నిర్దేశించుకోండి. దాన్ని సాధించేందుకు ప్రణాళిక రూపొందించుకోండి. వచ్చే 3 నెలల్లో, 12 నెలల్లో ఎక్కడి వరకు చేరుకోవాలో నిర్ణయించుకోండి. మీకు భయం కలిగించే అంశాల జాబితాను సిద్ధం చేసుకోండి. ఆ భయాలను అధిగమించే కార్యాచరణకు శ్రీకారం చుట్టండి. ఒక్కమాట. -మీ కలలు మీకే తెలుసు. వాటిని సాకారం చేసుకునే శక్తీ మీలోనే ఉంది!

-మహాదేవ

## వింతల్లో వింతలు

### దిక్కులేని కోట!



రష్యాలోని వోల్గోగ్రాడ్ ప్రాంతంలో పచ్చని పొలాల మధ్య ఒక వ్యాపారవేత్త సొంత కోటను కట్టుకున్నాడు, బురుజులు, విల్లమ్ముల రంధ్రాలతో సహా! "మధ్యయుగంలో బతకాలని కలగన్నా"నన్న అతడి కల సగంలోనే ఆగిపోయింది. ఇప్పుడు 5.5 కోట్ల రూపాయలకు అమ్మకానికి పెట్టాడు. హోటల్‌గా మార్చుకోవచ్చు, టూరిస్ట్ క్యాంప్ చేయవచ్చు.. లేదా జాంబీలొస్తే క్షేమంగా దాక్కోవచ్చు! మొదట 33 మిలియన్ రూబుళ్లు అడిగాడు. తరువాత ధర తగ్గించాడు, మళ్లీ పెంచాడు. కోటకు కాపలా దొరకలేదు. పాపం.. కొనుగోలుదారుడూ దొరకలేదు! వ్యాపారవేత్త కట్టుకున్న సొంతకోట పాపం.. దిక్కులేనిదానిలా అలాగే ఉండిపోయింది!

## భారత టీ20 కెప్టెన్‌గా అతడికే అగార్కర్ మద్దతు..

# గంభీర్ విముఖత?

టీమిండియా టీ20 కెప్టెన్ మార్పు అంశంపై భారత క్రికెట్ వర్గాల్లో జోరుగా చర్చ నడుస్తోంది. భారత్‌కు ఈ ఏడాది ప్రపంచకప్ టైటిల్ అందించినప్పటికీ సూర్యకుమార్ యాదవ్‌పై వేటు వేసేందుకు భారత ?క్రికెట్ నియంత్రణ మండలి సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఒకప్పుడు ప్రపంచ నంబర్‌వన్ బ్యాటర్‌గా ఉన్న సూర్య.. సారథిగా పగ్గాలు చేపట్టిన తర్వాత ఆటగాడిగా తేలిపోవడమే ఇందుకు కారణం. అంతేగాక టీ20 ప్రపంచకప్-2028 టోర్నీకి జట్టును సన్నద్ధం చేసే క్రమంలో 35 ఏళ్ల సూర్య వయసు కూడా ఓ అడ్డంకిగా మారిందనే అభిప్రాయాలు ఉన్నాయి.



**పరిశీలనలో మూడు పేర్లు**

ఈ పరిణామాల నేపథ్యంలో బీసీసీఐ కొత్త కెప్టెన్ విషయంలో తీవ్రంగా కసరత్తు చేస్తున్నట్లు బోర్డు సన్నిహిత వర్గాలు తెలిపాయి. వరల్డ్‌కప్ వీరుడు సంజూ శాంసన్, శ్రేయస్ అయ్యర్, అక్షర్ పటేల్‌ల పేర్లు పరిశీలనలో ఉన్నట్లు ఇటీవల వెల్లడించాయి. అయితే, తాజా సమాచారం ప్రకారం.. సంజూ, అక్షర్‌లను కాదని శ్రేయస్ అయ్యర్‌కే సెలక్షన్ కమిటీ ఓటేసినట్లు సమాచారం. ఇందులో చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్‌దే ప్రధాన పాత్ర అని తెలుస్తోంది. ఈ విషయం గురించి బీసీసీఐ వర్గాలు 'టైమ్స్ ఆఫ్ ఇండియా'తో మాట్లాడుతూ..

**అతడికే ఓటేసిన అగార్కర్**

"అజిత్ దృఢచిత్తం గల చీఫ్ సెలక్టర్. స్ట్రాంగెస్ట్ చీఫ్ సెలక్టర్లలో అతడు ముందు వరుసలో ఉంటాడు. భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఇప్పటికే అతడు ఎన్నో కఠిన నిర్ణయాలు తీసుకున్నాడు. తన ప్యానెల్‌తో కలిసి కొత్త టీ20 కెప్టెన్ కోసం అగార్కర్ తీవ్రంగా కసరత్తు చేస్తున్నాడు. ఇందులో భాగంగానే శ్రేయస్ అయ్యర్‌ను తొలుత వన్డేలకు వైస్ కెప్టెన్‌గా నియమించారు. టీ20 ప్రపంచకప్-2026 ఆరంభానికి ముందే శ్రేయస్ విషయంలో ఒక నిర్ణయమైతే జరిగిపోయింది" అని పేర్కొన్నాయి.

**గంభీర్ విముఖత!**

అయితే, హెడ్‌కోచ్ గౌతం గంభీర్ మాత్రం శ్రేయస్ అయ్యర్ విషయంలో అగార్కర్‌తో ఏకీభవించడం లేదని సమాచారం. "గంభీర్ మనసులో ఒకరు ఉండొచ్చు. సెలక్టర్లు వేరొకరి గురించి ఆలోచించవచ్చు. అయితే, అక్షర్ పటేల్ వరల్డ్‌కప్ టోర్నీలో వైస్ కెప్టెన్‌గా వ్యవహరించిన విషయాన్ని మర్చిపోవద్దు.

**రేసులో ఇషాన్ కూడా!**

ఇక ఇషాన్ కిషన్.. అతడి వయసు చిన్నదే. ఫామ్‌లో ఉన్నా డు. సారథిగానూ నిరూపించుకుంటున్నాడు. ఇదిలా ఉంటే.. సంజూ శాంసన్ విషయంలో మాత్రం సెలక్టర్లు సంతృప్తిగా లేరు. అతడి నిలకడలేని ఆట తీరే ఇందుకు కారణం. కాబట్టి శ్రేయస్ అయ్యర్‌తో పాటు ఇషాన్, అక్షర్ కూడా రేసులో ఉన్నారని చెప్పవచ్చు. కానీ సంజూకు మాత్రం అవకాశం ఉండకపోవచ్చు" అని బీసీసీఐ సన్నిహిత వర్గాలు వెల్లడించాయి. ఏదేమైనా ఐర్లాండ్, ఇంగ్లండ్ పర్యటన తర్వాత కొత్త టీ20 కెప్టెన్ గురించి అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది.

## కార్ల్‌సన్‌కు మళ్లీ షాక్.. ప్రజ్ఞానంద క్లాసికల్ విక్టరీ



ఓస్లో: యువ గ్రాండ్‌మాస్టర్ ఆర్ ప్రజ్ఞానంద(్రాతీుఖస్త్రస్త్రఖుఖుఅనష్ఖు) మళ్లీ షాకిచ్చాడు. హోమ్‌టౌన్ హీరో, వరల్డ్ నెంబర్ వన్ ప్లేయర్ మ్యాగ్నస్ కార్ల్‌సన్‌పై వరుసగా రెండోసారి విక్టరీ కొట్టాడు. నార్వే చెస్ టోర్నీలో క్లాసికల్ గేమ్‌లోనూ కార్ల్‌సన్‌పై స్టన్నింగ్ విక్టరీ సాధించాడు ప్రజ్ఞానంద. మరోవైపు వరల్డ్ చాంపియన్ డీ గుకేశ్.. నార్వే టోర్నీలో చేతులెత్తేశారు. 8వ రౌండ్ గేమ్‌లో ఫ్రెంచ్ గ్రాండ్‌మాస్టర్ అలిరేజా ఫిరౌజా చేతిలో ఓటమి పాలయ్యాడు.దీంతో పాయింట్ల పట్టికలో గుకేశ్ దిగువ స్థాయిలో ఉండిపోయాడు. డబుల్ రౌండ్ రాబిన్ ఎలైట్ ఈవెంట్‌లో ప్రజ్ఞానంద అసాధారణ ప్రతిభ కనబరిచారు. క్లాసికల్ గేమ్‌లో ఈ ఏడాది కార్ల్‌సన్‌పై రెండు సార్లు గెలిచిన ప్లేయర్‌గా ఇండియన్ స్టార్ నిలిచాడు. ఈ టోర్నీలో ఇంకా రెండు రౌండ్లు మిగిలి ఉన్నాయి. కానీ 20 ఏళ్ల ప్రజ్ఞానంద 12 పాయింట్లతో ప్రస్తుతం మూడవ స్థానంలో ఉన్నాడు. అలీరేజా 13 పాయింట్లతో రెండో స్థానంలో, అమెరికన్ గ్రాండ్‌మాస్టర్ వెస్లే సో 14 పాయింట్లతో మొదటి స్థానంలో ఉన్నాడు. నార్వే టోర్నీలో కార్ల్‌సన్ పేలవ ఫామ్ కొనసాగుతోంది. అయిదు సార్లు ప్రపంచ చాంపియన్ కార్ల్‌సన్ కేవలం 9 పాయింట్లే సాధించాడు. తర్వాత జరిగే రెండు క్లాసికల్ గేమ్స్‌లో అతను గెలిచినా.. పాయింట్ల విషయంలో అతను నెట్టుకురావడం కష్టమే. ఇక ప్రజ్ఞానంద చేతిలో మొత్తానికి మూడు సార్లు కార్ల్‌సన్ ఓడారు.

## స్పోర్ట్స్

## న్యూజిలాండ్‌తో అతిపెద్ద ద్వైపాక్షిక సిరీస్.. 5 టీ20లు, 5 వన్డేలు, 2 టెస్టులు ఆడనున్న భారత్



ఆక్లాండ్: న్యూజిలాండ్‌లో ఇండియా పర్యటించనున్నది. ఆ రెండు దేశాల మధ్య అతిపెద్ద ద్వైపాక్షిక క్రికెట్(×అఎఖు ఎం చీవష్గఖ్రీఖఅఎ) సిరీస్ జరగనున్నది. అక్టోబర్ 22 నుంచి డిసెంబర్ ఒకటో తేదీ వరకు జరిగే ఈ సిరీస్‌లో 5 టీ20 మ్యాచ్‌లు, 5 వన్డేలు, రెండు టెస్టులు ఆడనున్నారు. సుమారు 40 రోజుల పాటు ఈ సిరీస్ కొనసాగనున్నది. ఇప్పటిక వరకు రెండు దేశాల మధ్య జరగబోయే అతిపెద్ద ద్వైపాక్షిక సిరీస్ ఇదే కానున్నది. న్యూజిలాండ్ పర్యటనలో మొత్తం 12 మ్యాచ్‌లు ఉండనున్నాయి. గతంలో ఎప్పుడూ ఇంత భారీ సంఖ్యలో అక్కడ సిరీస్ జరగలేదు. రెండు దేశాల మధ్య క్రీడాసంబంధాలకు వందేళ్ళు నిండిన నేపథ్యంలో ఈ భారీ సిరీస్‌కు ప్లాన్ చేశారు. అక్టోబర్ 22వ తేదీన తొలి టీ0 మ్యాచ్ క్రైస్ట్‌చర్చ్‌లో జరగనున్నది. టీ20 సిరీస్ తర్వాత వన్డే సిరీస్ జరుగుతుంది. నవంబర్ 4వ తేదీన ఆక్లాండ్‌లో తొలి వన్డే జరుగుతుంది. ఇక నవంబర్ 19 నుంచి 23 వరకు వెల్లింగ్టన్‌లో ఫస్ట్ టెస్ట్ మ్యాచ్, నవంబర్ 27 నుంచి డిసెంబర్ 1 వరకు రెండో టెస్టు క్రైస్ట్‌చర్చ్‌లో జరగనున్నది. కేవలం క్రికెట్ సిరీస్ మాత్రమే కాదు అని, రెండు దేశాల మధ్య చరిత్ర, సంస్కృతి సంబంధాలకు చెందిన సంబరాలు జరగనున్నట్లు న్యూజిలాండ్ క్రికెట్ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ గ్లెన్ క్రిట్‌చెల్లీ తెలిపారు. కోహ్లీ, బుమ్రా లాంటి ఆటగాళ్లు కూడా ఈ టూర్‌కు వస్తారని, దానికి తగినట్లు తాము ప్రిపేరవులున్నట్లు కివీస్ మార్కెటింగ్ చీఫ్ చెప్పారు.2019-20 సీజన్ తర్వాత న్యూజిలాండ్‌కు భారత్ వెళ్లలేదు. కానీ ఆ తర్వాత రెండుసార్లు ఇండియాలో కివీస్ టూర్ చేసింది.



కాజల్ అగర్వాల్ పింక్ అవుట్‌ఫిట్ లుక్ ఇన్‌స్టాగ్రామ్‌లో వైరల్‌గా మారింది

## తక్కువ టైంలో షూట్ .. బాక్సాఫీస్‌లో బ్లాక్‌బస్టర్ హిట్ మూవీస్!




ఒక సినిమా తీయాలంటే నెలలు, ఒక్కోసారి ఏళ్ల తరబడి టైం పడుతుంది. కానీ టాలీవుడ్‌లో కొన్ని సినిమాలు మాత్రం చాలా తక్కువ రోజుల్లో, మరికొన్ని కేవలం గంటల వ్యవధిలోనే షూటింగ్ పూర్తి చేసుకుని బాక్సాఫీస్ దగ్గర వండర్స్ క్రియేట్ చేశాయి. తక్కువ బడ్జెట్‌లో, తక్కువ సమయంలో తెరకెక్కి... బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల వర్షం కురిపించిన ఆ క్రేజీ సినిమాలు ఏవో, వాటి వెనుక ఉన్న ఆసక్తికర కథలేంటో ఇప్పుడు తెలుసుకుందాం.

**29 రోజుల్లోనే చిరంజీవి రికార్డు:**

మెగాస్టార్ చిరంజీవి కెరీర్‌లో వన్ ఆఫ్ ది బిగ్గెస్ట్ మైలురాయి 'ఇంట్లో రామయ్య వీధిలో కృష్ణయ్య' మూవీ. ఇక కోడి రామకృష్ణ డైరెక్షన్ లో 1980లో వచ్చిన ఈ బ్లాక్ బస్టర్ సినిమా షూటింగ్‌ను కేవలం 29 రోజుల్లోనే పూర్తి చేసేశారు. అప్పట్లో ఇదొక పెద్ద రికార్డుగా నిలిచింది.

**కల్ట్ క్లాసిక్ 'పెళ్లి చూపులు':**

విజయ్ దేవరకొండ, రీతూ వర్మ జంటగా తరుణ్ భాస్కర్ డైరెక్షన్‌లో వచ్చిన 'పెళ్లి చూపులు' సినిమా ఎంత పెద్ద హిట్ అయిందో మనందరికీ తెలుసు. ఇక ఈ కల్ట్ క్లాసిక్ మూవీని చాలా తక్కువ బడ్జెట్‌తో, కేవలం 25 నుంచి 30 రోజుల్లోనే చకచకా షూట్ చేసి థియేటర్లలోకి తెచ్చారు.అప్పట్లో యూత్‌కు ఈ సినిమా తెగ నచ్చేసింది.

**40 రోజుల్లో 'స్వామి రారా':**

ఇక నిఖిల్ సిద్దార్థ్, స్వాతి కాంబినేషన్‌లో వచ్చిన క్రైమ్ కామెడీ ఫిల్మ్ 'స్వామి రారా'. సుధీర్ వర్మను టాలెంటెడ్ డైరెక్టర్‌గా నిలబెట్టిన ఈ సినిమాను కేవలం 40 రోజుల్లోనే కంప్లీట్ చేశారు. ఇక థియేటర్లలో ఈ సినిమా సూపర్ హిట్‌గా నిలిచింది.

**సింగిల్ షెడ్యూల్‌లో నాగార్జున 'గగనం':**

ఇక కింగ్ నాగార్జున హీరోగా, రాధామోహన్ డైరెక్షన్‌లో వచ్చిన ఎయిర్ హైజాక్ డ్రామా 'గగనం'. ఈ సినిమాను ఎలాంటి కమర్షియల్ హంగులు లేకుండా, చాలా తక్కువ రోజుల్లోనే దాదాపు 35 రోజుల్లో సింగిల్ షెడ్యూల్‌లోనే కంప్లీట్ చేశారు. ఇక విమర్శకుల నుంచి కూడా ఈ సినిమాకు భారీ ప్రశంసలు దక్కాయి.

**కేవలం 11 గంటల్లోనే సినిమా:**

ఇక పి.సి. ఆదిత్య దర్శకత్వంలో 2011లో వచ్చిన '11 అవర్స్' అనే తెలుగు చిత్రం ఒక పెద్ద ప్రయోగం. ఈ సినిమా షూటింగ్‌ను ఏకంగా 11 గంటల్లోనే ఫినిష్ చేసి 'ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్'లో స్థానం సంపాదించుకున్నారు.

**సింగిల్ షాట్‌లో హన్సిక '105 మినిట్స్':**

హన్సిక మోత్వాని ఒకే ఒక్క క్యారెక్టర్‌గా నటించిన సరికొత్త సైకలాజికల్ థ్రిల్లర్ '105 మినిట్స్' మూవీ. ఇక రాజు దుస్సా తీసిన ఈ సినిమాను ఒక్క కట్ కూడా లేకుండా సింగిల్ షాట్‌లో రికార్డు స్థాయిలో చాలా తక్కువ టైంలోనే షూట్ చేసి అందరినీ ఆశ్చర్యపరిచారు. సినిమా హిట్ అవ్వడానికి వందల రోజులు షూటింగ్ చేయాల్సిన అవసరం లేదు, మంచి కంటెంట్ ఉంటే చాలని ఈ సినిమాలు నిరూపించాయి. ఇక తక్కువ టైంలోనే అద్భుతాలు సృష్టించిన ఈ చిత్రాలు ఎందరో కొత్త దర్శకులకు, నిర్మాతలకు ఎప్పటికీ ఒక పెద్ద ఇన్‌స్పిరేషన్.



శ్రద్ధా దాస్ పూల చీరలో కలకాలం అందం మరియు ఆకర్షణతో అబ్బురపరిచింది

PENSATTA TELUGU DAILY Printed, Published, Owned by CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 ,Publishe at D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 . And Printed at Chaitanya Vaaradhi printers, Do.No 2-99 Bharanikam, Paravada Anakapalli, Visakhapatnam- 531 021. Editor: CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 , Cell: 99853 15759, RNI. No APTEL/2023/87729, E-mail:anilchinthamneni@gmail.com